# నిధులు ఎక్కడ..? రోడ్లు ఎప్పుడు..?





వాస్తవాలు పలుకు DD9 వార్త

TGTEL/26/A2635

తెలుగు దినపత్రిక








హైదరాబాద్ | సంపుటి: 02 | సంచిక: 56 | 08-07-2026 బుధవారం | పేజీలు: 08 | వెల: 3/-


# కరువు కోరల్లోకి తెలంగాణ..

## వాన జాడే లేదు.. రైతుల్లో పెరుగుతున్న ఆందోళన!

**తెలంగాణలో వానల్లేవ్, వరదల్లేవ్**

**సీజన్ మొదలై నెల దాటినా పెద్ద వాన లేదు**

**ఆరుమళ్లు మొలకెత్తలేదు, విత్తులు మాడిపోతున్నాయి**

**ఈ నెలలోనూ వర్షాలు అంతంతమాత్రమే**

**ఎల్‌నినో ప్రభావంతో అప్పుడే కరువు ఛాయలు**

**హైదరాబాద్, (డిడి9 వార్త):**

తెలంగాణలో ఈ ఏడాది 'వర్షాకాలం' ఆశించిన స్థాయిలో లేకపోవడంతో నెమ్మదిగా కరువు ఛాయలు కమ్ముకుంటున్నాయి. సీజన్ ప్రారంభమై నెల రోజులు దాటినా.. రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురవకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. సాధారణంగా ఈ సమయానికి సాగు పనులు ఊపందుకోవాల్సి మిగతా 2లో..





## సింగరేణికి మరో 2 బొగ్గు బ్లాక్‌ల కేటాయింపు..

**సింగరేణికి నైనీ కోల్ బ్లాక్**

**తాడిచెర్ల-2 బ్లాక్ కూడా కేటాయింపు**

**బొగ్గు ఉత్పత్తి పెంచాలని సూచన**

**నైనీలో 35 ఏళ్లకు సరిపడా నిల్వలు**

**రూ.75 వేల కోట్ల ఆదాయం అంచనా**

**హైదరాబాద్, (డిడి9 వార్త):**

సింగరేణికి మరో రెండు కీలక బొగ్గు బ్లాక్‌లు దక్కనున్నాయి. ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్‌తో పాటు తాడిచెర్ల2 కోల్ బ్లాక్‌ను కూడా సింగరేణికి కేటాయిస్తున్నట్లు కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి ప్రకటించారు. ఈ నిర్ణయం సంస్థ భవిష్యత్తుకు పెద్ద ఊరటనిస్తుందని చెప్పారు.

ఢిల్లీలో మంగళవారం మాట్లాడిన కిషన్ రెడ్డి సింగరేణికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తోందన్నారు. బొగ్గు ఉత్పత్తిని మరింత పెంచాల్సిన అవసరం ఉందని సూచించారు. ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కేలా కేంద్రం చొరవ తీసుకుందని వెల్లడించారు. ఇతర రాష్ట్రాల్లో జరిగే బొగ్గు బ్లాక్‌ల వేలంలోనూ సింగరేణి పాల్గొనేలా తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నైనీ కోల్ బ్లాక్‌లో మరో 35 ఏళ్లకు సరిపడా బొగ్గు నిల్వలు ఉన్నాయని కిషన్‌రెడ్డి చెప్పారు. దీని వల్ల సింగరేణికి సుమారు రూ.75 వేల కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు. తెలంగాణలో లక్షలాది కుటుంబాల జీవనాధారం మిగతా 3లో..

# వయనాడ్‌లో మరోసారి కొండచరియల భీభత్సం

**కేరళలో విరుచుకుపడిన వరుణప్రళయం**

**సొరంగం నిర్మాణ స్థలంలో ప్రమాదం**

**కల్లాడి మీనాక్షి వంతెన వద్ద అలజడి**

**శిథిలాల కింద ముప్పైమంది కూలీలు**

**మలప్పురం-వయనాడ్ మార్గంలో రవాణా స్తంభన**

**ఘటనాస్థలికి చేరుకున్న ఎన్డీఆర్ఎఫ్ బృందాలు**

**వందమంది గ్రామస్థుల ముందస్తు తరలింపు**

**ముఖ్యమంత్రి వీడీ సతీశన్ అత్యవసర సమీక్ష**

**బాధిత ప్రాంతానికి మంత్రుల బృందం**

**మళ్లీ గుర్తొచ్చిన ముండక్కై విషాద జ్ఞాపకాలు**

**హైదరాబాద్, (డిడి9 వార్త):**

కేరళలోని వయనాడ్ జిల్లాను కొండచరియల ముప్పు మరోసారి వణికించింది. గత రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న రికార్డు స్థాయి కుంభవృష్టికి కొండప్రాంతాలు కదిలిపోయాయి. వ్యూహాత్మకంగా నిర్మిస్తున్న అనక్కంపొయిల్‌కల్లాడిమేప్పాడి జంట సొరంగం (ట్విన్ టన్నెల్) నిర్మాణ స్థలం వద్ద మంగళవారం ఉదయం భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. కల్లాడిలోని మీనాక్షి వంతెనకు అత్యంత సమీపంలో ఈ దురంతం చోటుచేసుకుంది. కొండపై నుంచి భారీగా మట్టిపెళ్లలు, బండరాళ్లు ఒక్కసారిగా వర్కర్లు ఉండే తాత్కాలిక నివాసాల పైకి దూసుకువచ్చాయి. ఈ ఘోర ప్రమాదంలో ఇద్దరు కార్మికులు మరణించగా, శిథిలాల కింద మరో 30 మంది వరకు మిగతా 2లో..



# ఉద్యోగుల జీతాలపై రేవంత్ కీలక నిర్ణయం..

**కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్**

**ఉద్యోగులకు నెల 1నే జీతాలు**

**డిజిటల్ గవర్నెన్స్‌కు ప్రత్యేక కమిటీ ఏర్పాటు**

**100 రోజుల్లో నివేదిక ఇవ్వాలని సీఎం ఆదేశం**

**జీతాలు ఆలస్యం చేస్తే ఏజెన్సీలపై కఠిన చర్యలు**



**హైదరాబాద్, (డిడి9 వార్త):**

రాష్ట్రంలోని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులతో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం ముగిసింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో పరిపాలన వ్యవస్థను పూర్తి స్థాయిలో డిజిటలైజ్ చేస్తూ 'డిజిటల్ గవర్నెన్స్' దిశగా చట్టాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారులకు చేర్చేందుకు మిగతా 2లో..

# తెలంగాణలో అద్దం లాంటి రోడ్లు..

**రూ.13,000 కోట్లతో భారీ రోడ్ల ప్రాజెక్టు**

**6,092 కిలోమీటర్ల మేర 441 రహదారుల అభివృద్ధి**

**రూ.338 కోట్లతో 14 కొత్త రోడ్లకు శంకుస్థాపన**

**యువతకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయన్న మంత్రి**

**హైదరాబాద్, (డిడి9 వార్త):**

తెలంగాణ రాష్ట్ర రహదారుల నెట్‌వర్క్‌ను "నా భూతో న భవిష్యత్" అన్న రీతిలో అత్యద్భుతంగా అభివృద్ధి చేయబోతున్నామని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రకటించారు. ఈ ప్రాంత ప్రజలతో తనకు ప్రత్యేకమైన, వెలకట్టలేని అనుబంధం ఉందని.. గతంలో ప్రజలు తమ సొంత డబ్బులు ఖర్చు పెట్టుకొని మరి తనను ఎంపీగా గెలిపించారని ఆయన కృతజ్ఞతతో గుర్తుచేసుకున్నారు. ఈ ప్రాంత బిడ్డగా ఇక్కడి మిగతా 2లో..



# ప్రదీప్ కన్‌స్ట్రక్షన్స్‌కు భారీ షాక్..!

**17 అంతస్తుల భవనంపై**

**జీహెచ్‌ఎంసీ నోటీసు!**

**చెరువు పరిరక్షణ**

**పరిమితిలో నిర్మాణమని ఆరోపణలు**

**నిర్మాణ అనుమతి రద్దుకు**

**జీహెచ్‌ఎంసీ చర్యలు**

**వినియోగ అనుమతి నిలిపివేత**

**రాజ్‌భవన్ రోడ్‌లోని**

**రెండు టవర్ల ప్రాజెక్టుపై వివాదం**

**కీలక వాస్తవాలను దాచిపెట్టి**

**అనుమతులు పొందారన్న ఆరోపణలు**

**హైదరాబాద్, (డిడి9 వార్త):**

హైదరాబాద్‌లోని ప్రముఖ నిర్మాణ సంస్థ ప్రదీప్ కన్‌స్ట్రక్షన్స్‌కు జీహెచ్‌ఎంసీ భారీ షాక్ ఇచ్చింది. సోమాజిగూడలోని రాజ్‌భవన్ రోడ్‌లో ఉన్న బహుళ అంతస్తుల గృహ నిర్మాణ ప్రాజెక్టుకు సంబంధించి నిర్మాణ అనుమతిని రద్దు చేయాలని ప్రతిపాదిస్తూ కారణం చెప్పాలంటూ నోటీసు జారీ చేసింది.

ప్రదీప్ రెడ్డి బద్వేలుకు చెందిన ఈ ప్రాజెక్టులో రెండు నేలమాళిగలు, స్టిల్ట్, 17 అంతస్తులతో కూడిన రెండు టవర్లు, క్లబ్ భవనం నిర్మించారు. అయితే ఈ భవనం నిర్మించిన స్థలం చెరువు మిగతా 2లో..

Pradeep CONSTRUCTIONS

# పార్టీ పేరు వివాదంపై ఢిల్లీ హైకోర్టుకు కవిత

**తెలంగాణ రక్షణ సమితి రిజిస్ట్రేషన్‌పై పిటిషన్ దాఖలు**

**ఎన్నికల సంఘం అభ్యంతరాలను సవాలు చేస్తూ కోర్టుకు**

**టీఆర్ఎస్ వచ్చేలా పేరు ఉండొద్దన్న ఈసీ నిబంధన**

**ఈసీ పంపిన నోటీసుకు సరైన సమాధానం ఇవ్వాలన్న హైకోర్టు**

**ముందు ఈసీకి వివరణ ఇచ్చాకే రావాలని కవితకు సూచన**

**విచారణ చేపడితే ఈసీ విధుల్లో జోక్యం చేసుకున్నట్లేనని వ్యాఖ్య**

**ప్రత్యామ్నాయ పేర్లు పరిశీలించాలని ఎన్నికల సంఘం స్పష్టీకరణ**

**తెలంగాణ రక్షణ సేన పేరు కూడా టీఆర్ఎస్‌ను పోలి ఉందన్న కోర్టు**

**కవిత పిటిషన్‌పై విచారణకు నిరాకరించిన ఢిల్లీ హైకోర్టు**

**కొత్త పార్టీ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో తలెత్తిన చట్టపరమైన చిక్కులు**

**హైదరాబాద్, (డిడి9 వార్త):**

తన కొత్త రాజకీయ పార్టీ పేరు ఖరారు వ్యవహారంలో ఎదురవుతున్న అభ్యంతరాలపై బీఆర్ఎస్ నేత కల్వకుంట్ల కవిత ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన పార్టీకి 'తెలంగాణ రక్షణ సమితి' అనే పేరును కేటాయించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ ఆమె న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. తమ పార్టీ పేరు రిజిస్ట్రేషన్‌కు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ జూన్ 23న తమకు ఒక లేఖ మిగతా 2లో..



### అహ్మదాబాద్ పేలుళ్ల కేసులో

# 38 మందికి మరణశిక్ష

**11 మందికి జీవితఖైదు**

**గుజరాత్ హైకోర్టు సంచలన తీర్పు**

**శిక్షలను సవాలు చేస్తూ నిందితులు**

**దాఖలు చేసిన పిటిషన్లు కొట్టివేత**

**మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు,**


**క్షతగాత్రులకు రూ.5 లక్షల చొప్పున పరిహారం**

**2027 మార్చి 31లోగా బాధితులకు చెల్లింపులు పూర్తి**

**చేయాలని ప్రభుత్వానికి స్పష్టీకరణ**

**2008 జులై 26న 21 చోట్ల బాంబుల మోత..**

**56 మంది అమాయకుల బలి, 246 మందికి గాయాలు**



**అహ్మదాబాద్, (డిడి9 వార్త):**

దేశాన్ని అతలాకుతలం చేసిన 2008 అహ్మదాబాద్ వరుస బాంబు పేలుళ్ల కేసులో గుజరాత్ హైకోర్టు చారిత్రాత్మక తీర్పు వెలువరించింది. ఈ కేసులో 38 మంది మిగతా 2లో..

# కరువు కోరల్లోకి తెలంగాణ..

**మొదటిపేజీ తరువాయి**

ఉండగా.. ఇప్పటికీ చాలా ప్రాంతాల్లో ఎక్కడి కక్కడ పొలాలు ఎండిపోయి కనిపిస్తున్నాయి. ఇప్పటికే భూమి మొత్తం పచ్చగా కనిపించాల్సి ఉండగా.. విత్తనాలు మాడిపోగా, ఆరుమళ్లు ఇంకా మొలకెత్తలేదు.

**రైతులపై అదనపు ఆర్థిక భారం:**
తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో చిరుజల్లులు తప్ప ఇప్పటివరకు చెప్పుకోదగ్గ వర్షపాతం నమోదు కాలేదు. దీంతో విత్తనాలు వేసిన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాభావం కారణంగా ఇప్పటికే వేసిన విత్తనాలు మొలకెత్తక పోగా.. కొన్ని ప్రాంతాల్లో అవి ఎండిపోతున్నాయి. మరోసారి విత్తనాలు వేయాల్సిన పరిస్థితి ఏర్పడడంతో రైతులపై అదనపు ఆర్థిక భారం పడుతోంది. ఎల్‌నినో ప్రభావం వల్ల ఈసారి రుతుపవనాలు బలహీనంగా ఉండటంతో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవుతోంది. ఇదే పరిస్థితి కొనసాగితే రాష్ట్రంలో కరువు తీవ్రరూపం దాల్చే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు.

**క్రమంగా పడిపోతున్న భూగర్భ జలాలు:**
వర్షాలు లేకపోవడంతో భూగర్భ జలమట్టాలు కూడా క్రమంగా పడిపోతున్నాయి. అనేక ప్రాంతాల్లో బోర్లు ఎండిపోతుండగా.. సాగునీటి సమస్య మరింత తీవ్రమవుతోంది. తాగునీటి సమస్య కూడా రానున్న రోజుల్లో పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నెలలో కూడా రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే సూచనలు పెద్దగా కనిపించడం లేదని వాతావరణ అధికారులు చెబుతున్నాయి. దీంతో రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు. తక్కువ నీటితో పండే పంటలను ఎంచుకోవడం, అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించడం ద్వారా నష్టాలను కొంతవరకు తగ్గించుకోవచ్చని అధికారులు పేర్కొంటున్నారు.

**ఆకాశం వైపు ఆశగా:**
ప్రస్తుతం వర్షాల కోసం రైతులు ఆకాశం వైపు



ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. రాబోయే రోజుల్లో అయినా భారీ వర్షాలు కురవాలని ఆ దేవుడిని కోరుకుంటున్నారు. వర్షాలు కురిసేందుకు కొన్నిచోట్ల గ్రామ దేవతలకు జనాలు పూజలు కూడా చేస్తున్నారు. 2005 ముందు పరిస్థితులు మరలా ఎదురయ్యాయని ప్రజలు అంటున్నారు. మరోవైపు ప్రభుత్వం కూడా పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అవసరమైన సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# వయనాడ్‌లో మరోసారి కొండచరియల భీభత్సం

**మొదటిపేజీ తరువాయి**

చిక్కుకుపోయినట్లు స్థానిక వర్గాలు వెల్లడించాయి.

రంగంలోకి ఎన్డీఆర్ఎఫ్ బలగాలు
ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి కొందరు కార్మికులను సురక్షితంగా బయటకు తీశారు. సమాచారం అందుకున్న వెంటనే కల్పెట్టా నుంచి ఫైర్ అండ్ రెస్క్యూ సర్వీసెస్, స్థానిక పోలీసులు, మీనంగడి నుంచి జాతీయ విపత్తు నిర్వహణ బలగాలు ఘటనాస్థలికి చేరుకుని యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాయి. కోజికోడ్ నుంచి కూడా అదనపు ఎన్డీఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దించారు. అయితే, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం, దట్టమైన పొగమంచు కారణంగా సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. కొండచరియలు విరిగిపడటంతో సొరంగం పనులకు ఉపయోగించే పలు వాహనాలు కూడా భారీగా దెబ్బతిన్నాయి. ఈ ప్రమాదం కారణంగా మీనాక్షి వంతెన వద్ద నది ఉగ్రరూపంలో ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో మలప్పురం వయనాడ్ మార్గంలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.

**ముఖ్యమంత్రి అత్యవసర సమీక్ష**
వయనాడ్ ప్రమాద తీవ్రతపై కేరళ ముఖ్యమంత్రి వీడీ సతీశన్ ఉన్నతాధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్‌తో ఫోన్లో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. యుద్ధప్రాతిపదికన శిథిలాలను తొలగించి, ప్రాణనష్టం జరగకుండా కార్మికులను త్వరగా రక్షించాలని ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు రాష్ట్ర మంత్రులు అనిల్ కుమార్, టి.సిద్ధిఖీ సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు వయనాడ్‌కు బయల్దేరి వెళ్లారు. కాగా, ప్రమాద స్థలానికి సమీపంలో ఉన్న దాదాపు 100 మంది స్థానికులను ముందస్తు జాగ్రత్తగా సురక్షిత ప్రాంతాలకు తరలించారు. గతంలో 2024 జులైలో వయనాడ్‌లోని ముండక్కై, చూర్‌మాలా పరిసర ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడి దాదాపు 300 మందికి పైగా ప్రాణాలు కోల్పోయిన పాత భయానక జ్ఞాపకాలను ఈ తాజా ఉదంతం మరోసారి స్థానికుల్లో రేకెత్తించింది.




# ప్రదీప్ కన్స్ట్రక్షన్స్‌కు భారీ షాక్..!

**మొదటిపేజీ తరువాయి**

పరిరక్షణ పరిమితిలో ఉందని, ఆ భూమిపై తీవ్ర వివాదం ఉన్నట్లు వచ్చిన నివేదికల ఆధారంగా జీహెచ్ఎంసీ చర్యలు ప్రారంభించింది. జీహెచ్ఎంసీ చట్టంలోని నిబంధనల ప్రకారం, నిర్మాణ అనుమతి పొందే సమయంలో ముఖ్యమైన వాస్తవాలను దాచిపెట్టి, తప్పుదారి పట్టించే సమాచారం సమర్పించినట్లు ప్రాథమికంగా గుర్తించినందున నిర్మాణ అనుమతిని రద్దు చేసే ప్రక్రియను ప్రారంభించింది. అలాగే ఈ భవనానికి సంబంధించి సమర్పించిన వినియోగ అనుమతి దరఖాస్తును కూడా ప్రస్తుతం పెండింగ్‌లో ఉంచింది. ఈ వ్యవహారంపై విచారణ పూర్తయ్యే వరకు వినియోగ అనుమతి జారీ చేయలేదని జీహెచ్ఎంసీ స్పష్టం చేసింది.

ప్రదీప్ కన్స్ట్రక్షన్స్ నుంచి వివరణ అందిన అనంతరం తదుపరి చర్యలపై జీహెచ్ఎంసీ నిర్ణయం తీసుకోనుంది.




# తెలంగాణలో అద్దం లాంటి రోడ్లు..

**మొదటిపేజీ తరువాయి**

సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని, అందుకే రోడ్ల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ శ్రీకారం చుట్టామని మంత్రి స్పష్టం చేశారు.

రూ. 13,000 కోట్లతో చారిత్రక రోడ్ల ప్రాజెక్టు
రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల రూపురేఖలను మార్చేందుకు ప్రభుత్వం భారీ ప్రణాళికతో ముందుకు వెళ్తోందని మంత్రి వివరించారు. మొత్తం రూ. 13,000 కోట్ల భారీ వ్యయంతో, 34 ప్యాకేజీల కింద, 6,092 కిలోమీటర్ల మేర విస్తరించిన 441 రోడ్లను హ్యామ్ (HAM - Hybrid Annuity Model) విధానంలో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల నల్లగొండ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించుకున్నామని ఆయన గుర్తుచేశారు. ప్రమాదాలు లేని క్వాలిటీ రోడ్లుగా వీటిని తీర్చిదిద్దుతామని, రోడ్లు రద్దీగా ఉండే హైదరాబాద్ రూరల్ సర్కిల్ 1 & 2 ప్యాకేజీల్లోనే దాదాపు 30 రోడ్లను అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు.

రూ. 338 కోట్లతో 14 రోడ్లకు శంకుస్థాపన
అభివృద్ధి పనుల్లో భాగంగా తాజాగా రూ. 338 కోట్ల వ్యయంతో 149 కిలోమీటర్ల మేర విస్తరించే 14 రహదారుల నిర్మాణ పనులకు




శంకుస్థాపన చేసుకున్నట్లు మంత్రి కోమటి రెడ్డి తెలిపారు. ముఖ్యంగా ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, మేడ్చల్, ఎల్బీనగర్ నియోజకవర్గాల్లో నాలుగు లేన్ల (4Lane) రహదారుల నిర్మాణం ఒక చారిత్రక ఘట్టమని ఆయన అభివర్ణించారు. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రిగా, ఈ ప్రాంత ప్రజల మనిషిగా అద్దం లాంటి రహదారులను నిర్మించి తీరుతామని.. ఈ రోడ్ల కనెక్టివిటీ ద్వారా రాబోయే రోజుల్లో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింతగా పెరుగుతాయని మంత్రి వెంకట్‌రెడ్డి భరోసా ఇచ్చారు.

# పార్టీ పేరు వివాదంపై ఢిల్లీ హైకోర్టుకు కవిత

**మొదటిపేజీ తరువాయి**

పంపిందని ఆమె తన పిటిషన్‌లో పేర్కొన్నారు. గతంలో ఉన్న 'టీఆర్ఎస్' అనే అక్షరాలు గానీ, దానికి దగ్గరగా వచ్చే అర్థం గానీ స్ఫురించేలా ఏ పేరు ఉండకూడదని ఈసీ స్పష్టం చేసిందని, కేవలం ప్రత్యామ్నాయ పేర్లు మాత్రమే సూచించాలని కోరిందని కవిత కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

**ముందు ఈసీకి**
**సమాధానం చెప్పండి: హైకోర్టు**
కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది. ఆమె ప్రతిపాదించిన 'తెలంగాణ రక్షణ సేన' లేదా 'తెలంగాణ రక్షణ సమితి' అనే పేర్లు పాత 'టీఆర్ఎస్' పార్టీకి అర్థం వచ్చేలాగే ఉన్నాయని న్యాయస్థానం అభిప్రాయపడింది. ఎన్నికల సంఘం పంపిన నోటీసులకు ముందుగా సరైన రీతిలో చట్టపరమైన సమాధానం ఇవ్వాలని కవితకు హైకోర్టు స్పష్టం చేసింది. ఈసీ అడిగిన ప్రశ్నలకు సరైన వివరణ ఇచ్చిన తర్వాతే న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని సూచించింది. ఎన్నికల సంఘం తుది నిర్ణయం తీసుకోక ముందే ఈ పిటిషన్‌ను తాము విచారణకు స్వీకరించడమంటే.. ఈసీ స్వతంత్ర విధుల్లో జోక్యం చేసుకోవడమే అవుతుందని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. దీంతో ఈసీ లేఖకు సమాధానం ఇవ్వడమే తదుపరి మార్గంగా కవితకు కోర్టు సూచించినట్లయింది.




# సింగరేణికి మరో 2 బొగ్గు బ్లాక్‌ల కేటాయింపు..

**మొదటిపేజీ తరువాయి**

సింగరేణి అని పేర్కొన్నారు.
తాడిచెర్ల2 కోల్ బ్లాక్‌ను కూడా సింగరేణికే కేటాయించాలని కేంద్రం నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. ఈ బ్లాక్‌తో సంస్థ కార్యకలాపాలు మరింత బలోపేతం అవుతాయన్నారు. భవిష్యత్తులో ఉత్పత్తి పెరగడానికి ఇది దోహదపడుతుందని తెలిపారు.



# ఉద్యోగుల జీతాలపై రేవంత్ కీలక నిర్ణయం..

**మొదటిపేజీ తరువాయి**

ఈ విధానం ఎంతో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కూడా ప్రతి నెల ఒకటో తారీఖునే జీతాలు అందేలా చూడాలని, ఇందుకోసం వివిధ విభాగాల్లో పనిచేస్తున్న సదరు ఉద్యోగుల వివరాలు, వారి జీతాలు, బ్యాంక్ ఖాతాల సమాచారాన్ని పూర్తి స్థాయిలో డిజిటలైజ్ చేయాలని స్పష్టం చేశారు. ఈ డిజిటల్ గవర్నెన్స్ ప్రక్రియపై పూర్తిస్థాయి కసరత్తు చేసేందుకు ఒక ప్రత్యేక కమిటీని నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కమిటీ రాబోయే 100 రోజుల్లోగా నివేదిక సమర్పించి, ఈ వ్యవహారాన్ని ఒక కొలిక్కి తీసుకురావాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇదే సమయంలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఏజెన్సీల తీరుపై సీఎం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం



సకాలంలో నిధులు విడుదల చేసినప్పటికీ, ఉద్యోగులకు సమయానికి జీతాలు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేసే ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు తేల్చి చెప్పారు.

# అహ్మదాబాద్ పేలుళ్ల కేసులో 38 మందికి మరణశిక్ష

**మొదటిపేజీ తరువాయి**

నిందితులకు మరణశిక్ష, మరో 11 మందికి జీవితఖైదు విధిస్తూ 2022లో ప్రత్యేక న్యాయస్థానం (Special Court) ఇచ్చిన తీర్పును హైకోర్టు పూర్తిగా సమర్థించింది. కిందికోర్టు విధించిన శిక్షలను సవాలు చేస్తూ నిందితులు దాఖలు చేసిన పిటిషన్లన్నింటినీ న్యాయస్థానం కొట్టివేసింది.

దోషులకు కఠిన శిక్షలు ఖరారు చేయడంతో పాటు, మానవతా దృక్పథంతో బాధితులకు అండగా నిలవాలని హైకోర్టు ఆదేశించింది. ఈ ఘోర కలికాలంలో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలకు రూ. 10 లక్షల చొప్పున, తీవ్రంగా గాయపడిన వారికి రూ. 5 లక్షల చొప్పున పరిహారం అందించాలని గుజరాత్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ పరిహార చెల్లింపుల ప్రక్రియను *మార్చి 31, 2027* లోగా పూర్తి చేయాలని గడువు విధించింది.

**ఆ నాడు ఏం జరిగింది?**
2008 జులై 26న అహ్మదాబాద్ నగరం రక్తాశ్రువులు కార్చింది. ఉగ్రవాదులు పక్కా ప్రణాళికతో కేవలం 70 నిమిషాల వ్యవధిలో నగరవ్యాప్తంగా 21 ప్రాంతాల్లో వరుస బాంబు పేలుళ్లకు పాల్పడ్డారు. జనం రద్దీగా ఉండే ప్రాంతాలు, మార్కెట్లు, ఆఖరికి గాయపడిన వారిని చేర్పించిన ఆసుపత్రుల వద్ద కూడా బాంబులు పేల్చారు. ఈ ఘోర దురంతంలో 56 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోగా, 246 మంది తీవ్రంగా గాయపడ్డారు. పేలుళ్ల తీవ్రత ఏ స్థాయిలో ఉందంటే.. ఆ శబ్దాల ధాటికి సమీపంలో ఉన్న అనేకమంది కొంతకాలం పాటు తమ వినికిడి శక్తిని సైతం కోల్పోయారు. ఈ దారుణం జరిగిన రెండు రోజుల తర్వాత సూరత్‌లోనూ పోలీసులు పలు బాంబులను గుర్తించి నిర్వీర్యం చేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

**గోధ్రా అల్లర్లకు ప్రతీకారంగానే..**
ఈ అమానవీయ ఘటనపై దర్యాప్తు చేపట్టిన అహ్మదాబాద్ నగర క్రైమ్ బ్రాంచ్.. నిందితులను పట్టుకునేందుకు విస్తృతంగా గాలించింది. దర్యాప్తు సంస్థలు వంద మందిని నిందితులుగా గుర్తించగా, అందులో 78 మందిపై సుదీర్ఘ విచారణ సాగింది. 2002లో జరిగిన గోధ్రా అనంతర అల్లర్లకు ప్రతీకారంగానే ఈ పేలుళ్లకు ఒడిగట్టినట్లు విచారణలో తేలింది. ఆ తర్వాత నిషేధిత ఉగ్రవాద సంస్థ 'ఇండియన్ ముజాహిదీన్' (IM) ఈ దాడులకు తామే బాధ్యులమని ప్రకటించుకుంది.

**కోర్టు విచారణ - నాటకీయ పరిణామాలు**
దాదాపు 14 ఏళ్ల సుదీర్ఘ విచారణ అనంతరం 2022లో ప్రత్యేక న్యాయస్థానం తీర్పునిస్తూ.. 49 మందిని దోషులుగా తేల్చింది. ఇందులో 38 మందికి ఉరిశిక్ష, 11 మందికి జీవిత ఖైదు విధించింది. సాక్ష్యాధారాలు లేని కారణంగా మరో 28 మందిని నిర్దోషులుగా విడుదల చేసింది. ఈ కేసులో అప్రూవర్‌గా మారిన ఒక నిందితుడికి కోర్టు క్షమాభిక్ష ప్రసాదించగా.. తొలుత ఇచ్చిన వాంగ్మూలాలను ఉపసంహరించుకుని కోర్టును పక్కదారి పట్టించేందుకు ప్రయత్నించిన మరో నలుగురు అప్రూవర్లకు మాత్రం శిక్ష ఖరారు చేసింది.

ఈ కేసు విచారణ సాగుతున్న సమయంలో జైల్లో తీవ్ర నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. అహ్మదాబాద్‌లోని సబర్మతి సెంట్రల్ జైల్లో ఉన్న నిందితుల్లో 24 మంది.. ఏకంగా సొరంగం (టన్నెల్) తవ్వి జైలు నుంచి తప్పించుకునేందుకు సాహసోపేతమైన కుట్ర పన్నారు. అయితే సమయస్ఫూర్తితో వ్యవహరించిన పోలీసులు, జైలు అధికారులు ఆ కుట్రను సకాలంలో భగ్నం చేశారు.

తాజాగా గుజరాత్ హైకోర్టు ప్రత్యేక కోర్టు ఇచ్చిన ఉరిశిక్షలను సమర్థిస్తూ తీర్పునివ్వడంపై బాధితుల కుటుంబాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. న్యాయం జరిగిందని, ఉగ్రవాదులకు ఇలాంటి శిక్షలే సరైనవని వారు పేర్కొంటున్నారు.

# విద్యే మన్యం బిడ్డల బంగారు బాట: డా. కృష్ణ చైతన్య స్వామి

- **చర్ల మండలంలో ఘనంగా 'విద్యా వికాసం' కార్యక్రమం**
- **గిరిజన విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, స్టేషనరీ పంపిణీ**

**భద్రాచలం, జులై 7 (డిడి9 వార్త)**

"విద్య అనేది చీకటి బతుకుల్లో వెలుగులు నింపే దివ్వె.. మనిషిని ఉత్తమ పౌరుడిగా తీర్చిదిద్దే వజ్రాయుధం. మన్యం బిడ్డలు ఆధునిక ఏకలవ్యులుగా ఎదిగి, విద్యా రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి" అని శ్రీనృసింహ సేవా వాహిని వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి ఆకాంక్షించారు. భద్రాచలం మన్యంలోని గిరిపుత్రులకు కొండంత అండగా నిలుస్తూ, నిస్వార్థ సేవతో మానవత్వానికి మారుపేరుగా నిలుస్తున్న ఆయన, ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా చర్ల మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులకు 'విద్యా వికాసం' కార్యక్రమంలో భాగంగా పాఠ్యపుస్తకాలు, బ్యాగులు, ఇతర స్టేషనరీ కిట్లను పంపిణీ చేశారు.

చలించిపోయి.. సేవా యజ్ఞం మొదలుపెట్టి..
గతంలో వర్షాకాలంలో చిరిగిన సంచులతో, పుస్తకాలు తడిసిపోతుండగా విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను కళ్లారా చూసి డా. కృష్ణ చైతన్య స్వామి తీవ్రంగా చలించిపోయారు. అప్పటి నుంచే పేద విద్యార్థులకు భరోసానివ్వాలని నిర్ణయించుకొని 'విద్యా వికాసం' పేరుతో సేవా యజ్ఞాన్ని ప్రారంభించారు. ఆయన చేస్తున్న కృషికి ముగ్ధులైన మన్యంలోని పల్లె ప్రజలు, "స్వామి మా ఇంటి పెద్ద కొడుకు" అంటూ ఆప్యాయతను చాటుకుంటున్నారు.

పేదరికం నుంచి విముక్తికి విద్యే మార్గం:
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "పేదరికం నుంచి విముక్తి పొందాలంటే విద్య ఒక్కటే సరైన మార్గం. ఆర్థిక ఇబ్బందులతో చదువుకు దూరమవుతున్న హరిజన, గిరిజన విద్యార్థులకు మా సంస్థ వెన్నుదన్నుగా ఉంటుంది. ప్రతి బిడ్డ విద్యా కుసుమంగా వికసించి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు. దేవుడు ప్రసాదించిన ఈ జన్మ లోకానికి సేవ చేయడానికేనని, రానున్న రోజుల్లో ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని మారుమూల గ్రామాలకు కూడా ఈ సేవలను విస్తరించనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల సిబ్బంది, గ్రామస్తులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# గంజాయి రహిత జిల్లానే లక్ష్యం

- **ప్రతి పోలీసు సిబ్బంది జవాబుదారీతనంతో పనిచేయాలి**
- **ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్‌హెచ్‌ఓ కార్యాలయం ఏర్పాటు**
- **గంజాయి నిర్మూలనలో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి నగదు రివార్డులు**
- **శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణపై, రికార్డులు నవీకరణ ప్రత్యేక దృష్టి**
- **జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**

**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో : (డిడి9 వార్త న్యూస్ )**

ఆదిలాబాద్ జిల్లాను పూర్తిస్థాయిలో గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సూచించారు. గంజాయి సాగు, రవాణా, విక్రయాలు, వినియోగంపై రాజీపడకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, గంజాయి కేసులను గుర్తించి సమర్థవంతంగా పనిచేసే సిబ్బందిని నగదు రివార్డులతో అభినందిస్తామని తెలిపారు. మంగళవారం ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో నూతనంగా నిర్మించిన స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ) కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ శాస్త్రోక్తంగా, వేదమంత్రాల నడుమ ప్రారంభించారు. అనంతరం ఎస్‌హెచ్‌ఓ కె. నరేష్ కుమార్ చేత పూజా కార్యక్రమాలు నిర్వహించి, అధికారుల సమక్షంలో ఆయనను విధుల కుర్చీలో కూర్చోబెట్టి ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణకు అంకితభావంతో పనిచేయాలని, పోలీస్ స్టేషన్‌ను ప్రజలకు మరింత చేరువ చేసే విధంగా సేవలందించాలని సూచించారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్ పరిశీలించి జిల్లా ఎస్పీ పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జవాబుదారీతనం, సమయపాలన, క్రమశిక్షణ, నిజాయితీతో విధులు నిర్వహించాలని, పెండింగ్ కేసులు, వర్టికల్స్ విధానాన్ని అమలు చేస్తూ రికార్డులు లేకుండా ఎప్పటికప్పుడు నవీకరణ చేపట్టాలని ఆదేశించారు. మండల పరిధిలో ఎలాంటి అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు అవకాశం ఇవ్వకుండా నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు.



ముఖ్యంగా ప్రతిరోజూ వాహన తనిఖీలు నిర్వహిస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్, నంబర్ ప్లేట్ లేని వాహనాలు, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టాలని స్పష్టం చేశారు. మండల కేంద్రంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చేపడుతున్న "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా అమలు చేయాలని, "కాకి కిడ్స్" కార్యక్రమం ద్వారా విద్యార్థులు, యువత, ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని, రోడ్డు ప్రమాదాలను నివారించాలని సూచించారు. గంజాయి నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యంతో పాటు పోలీసు సిబ్బంది చురుకైన పాత్ర పోషించాలని, గంజాయి సాగు, రవాణా, విక్రయాలు, వినియోగంపై సమాచారం సేకరించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పీ రుత్వీక్ సాయి కొట్టే ఐపీఎస్, ఇచ్చోడ రూరల్ సీఐ సి.హెచ్. రమేష్, ఇచ్చోడ ఇన్‌స్పెక్టర్ కె. నరేష్ కుమార్, ఎస్సైలు ఈశ్వర్, రామకృష్ణ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# నూతన యంఈవో తిలావత్ గోపాల్ సింగ్‌కు ఘన సన్మానం

- **ఆడే జైపాల్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కారం**
- **మండల విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్ష**

**డిడి 9 వార్త**

గుడిహత్నూర్ మండల నూతన మండల విద్యాధికారి (యంఈఓ)గా బాధ్యతలు స్వీకరించిన తిలావత్ గోపాల్ సింగ్‌ను సామాజిక కార్యకర్త, కాంగ్రెస్ పార్టీ ఆశావహ జెడ్పీటీసీ అభ్యర్థి ఆడే జైపాల్ ఘనంగా సన్మానించారు. మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆడే జైపాల్ మాట్లాడుతూ మండల విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు విశేష కృషి చేయాలని నూతన ఎంఈవోను కోరారు. ఆయన నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలలు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవీదాస్, మాజీ ఎంపీటీసీ పెందుర్ జైరామ్, సేవాలాల్ సేన యూత్ అధ్యక్షుడు ఆడే సునీల్, ఉపసర్పంచ్ అమీన్, ముండే భాస్కర్, పవార్ సావిందర్, దరడే అర్జున్, లోకండే అంకుస్, పవార్ మల్లారి, పవార్ కృష్ణ, రాథోడ్ గణేష్ తదితరులు పాల్గొన్నారు



# పోతంగల్ మండల కేంద్రంలో ఘనంగా ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ వేడుకలు

**నిజామాబాద్ పోతంగల్ జూలై 7(డిడి9 వార్త):**

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణం వద్ద మంగళవారం రోజున జెండా ను ఎగురవేసి ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ వేడుకలు పోతంగల్ మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఎర్రోళ్ల యాదవరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు ఈ సందర్భంగా అధ్యక్షుడు యాదవరావు మాట్లాడుతూ సమాజ హితమే ఎమ్మార్పీఎస్ ఉద్యమ తత్వమని గౌరవ పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ సాధించి ఆ విజయ ఫలాలను మాదిగ, మాదిగ ఉపకులాలకు అందించి రేపటి తరాల భవిష్యత్తుకు చెరగని చరిత్రను నిర్మించిన ఘనత మందకృష్ణ మాదిగదని సామాజిక ఆర్థిక రాజకీయ అసమానతల లేని నూతన సమాజ నిర్మాణం కాంక్షిస్తూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం తన ప్రయాణాన్ని కొనసాగిస్తుందని అన్నారు. మాదిగ సమాజానికి దక్కవలిసిన రిజర్వేషన్ హక్కుల కోసం పోరాడుతూనే మరోవైపు నిరాదరణకు గురైన వర్గాలైన వికలాంగుల వృద్ధులు వితంతువుల కోసం పోరాడి వారికి పెన్షన్లు సాధించడం జరిగింది. గుండె జబ్బుల చిన్నారులకు ఉచిత ఆపరేషన్లు, ఆరోగ్యశ్రీ పథకం, ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లు, తెలంగాణ అమరుల కుటుంబాలకు ఉద్యోగాలు, మహిళ భద్రత కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, తెల్ల రేషన్ కార్డు ప్రజలకు 6 కిలోల బియ్యం పెంపు మొదలగు ఫలితాలను ఎమ్మార్పీఎస్ సాధించిందని అన్నారు. ఈ ఫలాలు కేవలం మాదిగల కోసం చేసినవి కావని , అన్ని వర్గాల సంక్షేమం సామాజిక బాధ్యతతో చేసిన ఉద్యమాలని అన్నారు. కాబట్టి సమాజ హితమే ధ్యేయంగా ఎమ్మార్పీఎస్ పోరాడుతుందని అన్ని వర్గాల ప్రజలు గుర్తించాలని అన్నారు. మాదిగల కోసం ముప్పై ఏళ్లుగా జరిగిన రాజీలేని పోరాటం విజయవంతమై తెలంగాణలో, ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ వర్గీకరణ అమలు జరుగుతుందని అన్నారు. ఈ విజయానికి కారణం ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి అన్ని వర్గాల ప్రజలు అందించిన సహకారమే అని అన్నారు .దేశంలో ఎన్నో కుల ఉద్యమాలు పుట్టినప్పటికీ లక్ష్యం సాధించే వరకు ఏ ఉద్యమం నిలబడలేకపోయాయి కాని ఎమ్మార్పీఎస్ మాత్రమే సజీవంగా నిలబడి లక్ష్యం చేరిందని దానికి సమాజం ఇచ్చిన సహకారమే ప్రధాన కారణమని అన్నారు. పోరాటాల ద్వారా సమాజానికి సంక్షేమ ఫలాలు అందించిన మన అధినేత మందకృష్ణ మాదిగ గారి జన్మదిన శుభాకాంక్షలు ఘనంగా తెలిపారు ఈ కార్యక్రమంలో పోతంగల్ ఉమ్మడి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు, గ్రామ సర్పంచ్ బజరంగ్ హనుమండ్లు, బి జె పి నాయకులు పబ్బ శేఖర్, రిటైర్ ఉద్యోగి నాగయ్య సార్, తిరుమలాపూర్ సర్పంచ్ కుమారుడు విజయ్, పోతంగల్ మండలం ఎమ్మార్పీఎస్ కమిటీ సభ్యులు, ఈరయ్య, సంగరం, వెంకటి, హరిదాస్, లింగం, రాజేష్, తదితరులు పాల్గొన్నారు



# విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల చోరీ ముఠా అరెస్ట్

- **నిజామాబాద్ జిల్లాలో 7గురు నిందితుల అరెస్ట్**
- **74 కిలోల రాగి తీగ స్వాధీనం**

**నిజామాబాద్ జిల్లా జులై 07(డీడీ9 వార్త):**

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లలోని రాగి తీగలను దొంగతనం చేస్తూ నిత్యం ఆందోళన కలిగిస్తున్న అంతర్ జిల్లా ముఠాను వేల్పూర్ పోలీసులు పట్టుకున్నారు. చోరీలకు పాల్పడుతున్న ఆరుగురు యువకులతో పాటు, వారికి సహకరిస్తూ దొంగిలించిన రాగిని కొనుగోలు చేస్తున్న స్క్రాప్ వ్యాపారిని సైతం పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయిచైతన్య వివరాలను వెల్లడించారు. ఆర్మూర్ పోచమ్మగల్లికి చెందిన ఆరుగురు యువకులు జల్సాలకు అలవాటుపడి చోరీ బాట పట్టారు. వీరిలో ప్రధాన నిందితులుగా ఉన్న వినోద్, విజయ్‌లు పాత ఇనుము కొనుగోలు చేసే ముసుగులో ఆర్మూర్ పరిసర ప్రాంతాల్లో తిరుగుతూ ట్రాన్స్‌ఫార్మర్లను గుర్తించేవారు. స్క్రాప్ వ్యాపారి అబ్దుల్ వసీం అలియాస్ తిల్లి బాబా ప్రోత్సాహంతో ఈ ముఠా రాత్రి వేళల్లో వేల్పూర్, బాల్కొండ, మెండోర, భీంగల్, ఆర్మూర్, యెర్గట్ల స్టేషన్ల పరిధిలో వరుసగా ట్రాన్స్‌ఫార్మర్లను తొలగించి రాగిని అపహరిస్తూ వచ్చారు. పాత నేరస్తుడైన అబ్దుల్ వసీంకు గతంలోనే పలు కేసులతో సంబంధం ఉండగా, ఇప్పుడు ఈ ముఠా సేకరించిన చోరీ సొత్తును కొనుగోలు చేస్తూ అక్రమంగా వ్యాపారాన్ని కొనసాగించాడు. నిందితులు మొత్తం 19 కేసుల్లో నిందితులుగా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. పడగల్ గ్రామ శివారులోని రైల్వే బ్రిడ్జి వద్ద నిందితులు వాహనాల్లో తరలిస్తుండగా పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 74 కిలోల రాగి తీగతో పాటు చోరీకి వినియోగించిన ఒక ట్రాలీ ఆటో, మూడు ద్విచక్ర వాహనాలు, ఐదు మొబైల్ ఫోన్లు మరియు పనిముట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును వేగంగా ఛేదించిన ఆర్మూర్ రూరల్ సీఐ జి.జాన్ రెడ్డి, వేల్పూర్, బాల్కొండ ఎస్ఐలు బి.సంజీవ్, కె.శైలెందర్, సిబ్బందిని పోలీస్ కమీషనర్ ప్రత్యేకంగా అభినందించారు.





# ఎమ్మార్పీఎస్ 32 ఆవిర్భావం

- **పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు**

**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో : (డిడి9 వార్త న్యూస్ )**

జిల్లా కేంద్రంలో ఎన్టీఆర్ చౌరస్తాలో దండోరా జెండాను ఆవిష్కరించిన అనంతరం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ మాట్లాడుతూ 1994 జులై 7న ప్రకాశం జిల్లా ఈదుమూడి అనే కుగ్రామంలో 18 మంది యువకులతో మొదలైన దండోరా ఉద్యమం యొక్క ప్రధాన లక్ష్యం రాజ్యాంగబద్ధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు అందరికీ సమానంగా రావాలని దాని ద్వారానే సామాజిక న్యాయం జరుగుతుందని ఎస్సీ రిజర్వేషన్ల ను ఏ బి సి డి లుగా చేయాలని ఎన్నో ఆటుపోట్లను ఎదురుదెబ్బలను వెన్నుపోట్లను పాలకుల కుట్రలను జైల నిర్బంధాలు అనేక అక్రమ బూటకపూ కేసులతో ప్రభుత్వాల అణిచివేతలను అదరకుండా బెదరకుండా తన మెడలో నల్ల కండువతో ఎదిరిస్తూ పద్మశ్రీమంద కృష్ణ మాదిగ నాయకత్వంలో పోరాటం చేసి 30 సంవత్సరాలకు వర్గీకరణ సాధించుకోవడం జరిగింది, ఆ యొక్క ఫలితాలను ఫలాలను మాదిగ జాతి యువత విద్యార్థులు అందిపుచ్చుకోని జాతికి మానవ వనరులుగా తయారై రాజ్యాధికారం దిశగా ప్రయాణం చేయాలని పిలుపునిస్తా ఉన్నాం.ఒకవైపు వర్గీకరణ ఉద్యమం చేస్తూనే మరోవైపు సామాజిక ఉద్యమాలను నిర్మించి పేదలకు సంక్షేమ ఫలాలు అందే విధంగా ఎమ్మార్పీఎస్ బలమైన పునాదిగా నిలిచింది, ప్రత్యేక తెలంగాణ కోసం ఉద్యమం.ఆరోగ్య శ్రీ పథకం, నిరాదరణ చెందిన అన్ని వర్గాలకు ఆసరా పెన్షన్లు, నాలుగు కిలోల నుండి ఆరు కిలోల రేషన్ బియ్యం పెంపు,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్టును యదా విధంగా కాపాడటం, మహిళలపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు

ఈరోజు ఈ రాష్ట్రంలో దేశంలో దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల మీద ఎక్కడ దాడులు జరిగినా దౌర్జన్యాలు జరిగిన స్పందించే సామాజిక బాధ్యతగల సంఘంగా, ఈ దేశ ప్రధాన మంత్రులు అయితేనేమి రాష్ట్రపతులు ముఖ్యమంత్రులచే కీర్తించబడే ఏకైక సంఘం ఎమ్మార్పీఎస్ ఈ నేపథ్యంలో మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో రాబోవు రోజుల్లో రాజకీయ శక్తిగా ఎదిగి ఈ రాష్ట్రాన్ని దేశాన్ని పరిపాలించే మెజార్టీ జనాభా కలిగిన మాదిగలకు హక్కు రాజ్యాంగబద్ధంగా ఉందని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ.. ఈరోజు ఈ జెండా ఆవిర్భావం మరియు మందకృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా పాల్గొన్నవారు. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఇండ్ల ఎల్లన్న మాదిగ, మాదిగ ఉద్యోగుల సమైక్య నాయకులు గుర్రాల ఆశన్న, ఆరేపల్లి గణేష్ కడదారపు పోచన్న, పెద్దింటి సూర్య ప్రసాద్, మేకల జితేందర్ వీహెచ్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నాందేవ్ విలాస్, రాచర్ల శరత్, సుద్దాల భాస్కర్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైభవంగా అక్కడి పూజ కార్యక్రమం

**ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం (డిడి9వార్త )**

అదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం జరీ గ్రామపంచాయతీ పరిధిలో షేకు కూడా గ్రామంలో ఆ కాడి పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఆదివాసుల సాంస్కృతి సాంప్రదాయాల ప్రకారం డోలు వాయిద్యాలతో వనదేవతలకు పూజలు చేశారు ప్రతి సంవత్సరం జూలై నెలలో వన దేవతలకు పూజలు చేయడం ద్వారా వర్షాలు బాగా కురిసి పాడి పంటలు పాడి పంటలు సమృద్ధిగా పండుతాయని వారి నమ్మకం తర తరాలుగా వస్తున్న ఈ ఆచారాన్ని ఆదివాసి కుల పెద్దల సమక్షంలో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ పెందుర్ జైతు మహాజన్ పెందూర్ మాధవ్ దేవరి మేస్త్రం భుజంగరావు తదితరులు పాల్గొన్నారు



# బోధన్‌లో వైభవంగా బోనాల పండుగ

**బోధన్, నిజామాబాద్ జిల్లా జులై 07(డీడీ9 వార్త) :**

బోధన్ పట్టణంలోని ఏకచక్ర నగర్‌లో గంగపుత్ర మరాఠా సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగ మంగళవారం ఘనంగా జరిగింది. కాలనీకి చెందిన మహిళలు, కులస్తులు డప్పు వాయిద్యాల నడుమ బోనాలను నెత్తిన ధరించి ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ గుమ్ముల అశోక్ రెడ్డి ఆ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు గటుమల్ సాగర్, సంఘ సభ్యులు సుభాష్, దశరథ్, తానాజీ, సీతారాం, గణేష్, దీపక్, పవన్, బాపూజీ, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.



# శిశు మరణాల నివారణకు ప్రత్యేక సంకల్పం

- **వైద్య ఆరోగ్య శాఖాధికారులకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి దిశానిర్దేశం**

**నిజామాబాద్ జిల్లా జులై 07(డీడీ9 వార్త) :**

జిల్లాలో శిశు జననాల తర్వాత 28 రోజులలోపు సంభవించే మరణాలను పూర్తిగా అరికట్టాలని, ఇందుకోసం వైద్యులు ప్రత్యేక సంకల్పంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మాతా శిశు సేవలను మరింత బలోపేతం చేయాల్సిన ఆవశ్యకత ఉందని, ముఖ్యంగా మేనరికం వివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో గర్భిణీల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించడంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారుల పాత్ర కీలకమని, ప్రమాదకర లక్షణాలను ముందే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. మూఢనమ్మకాలను తొలగించేందుకు కౌన్సెలింగ్ చేపట్టాలని, ఇప్పటికే నియోనేటల్ మరణాలను తగ్గించడంలో ఉత్తమ పనితీరు కనబరిచిన ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వైద్యులను అభినందించారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ గవర్నింగ్ కౌన్సిల్ రాష్ట్ర చైర్‌పర్సన్ డాక్టర్ కవితా రెడ్డి మాట్లాడుతూ... మాతృ మరణాల నివారణలో రక్తహీనతను అరికట్టడం ప్రధానమని స్పష్టం చేశారు. ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రుల సమన్వయంతో గర్భిణీలను సకాలంలో రిఫరల్ ఆసుపత్రులకు తరలించాలని, సిసెక్షన్లపై విస్తృత ఆడిట్ నిర్వహించాలని కోరారు. గర్భస్థ శిశువు



ఆరోగ్యానికి 34వ వారంలో ఇచ్చే స్టిరాయిడ్ చికిత్స ఎంతగానో దోహదపడుతుందని, అన్ని ఆసుపత్రుల్లో 'కంగారు మదర్ కేర్' విధానాన్ని అమలు చేయాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రాజశ్రీ మాట్లాడుతూ... గర్భిణీలను 12 వారాల లోపు నమోదు చేసి, ప్రసవ ప్రణాళికను రూపొందిస్తున్నామని తెలిపారు. పుట్టిన గంటలోపు ముర్రి పాలు పట్టించడం, తక్కువ బరువుతో జన్మించిన శిశువులకు ఎస్ఎన్‌సీయూలో ప్రత్యేక వైద్యం అందించడం ద్వారా ప్రాణాపాయం నుండి కాపాడవచ్చని వివరించారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు గర్భిణీల ఆరోగ్య స్థితిపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీకాంత్, ఐఎంఏ ప్రతినిధులు, వివిధ విభాగాల వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అవసరం

- **బోధన్ ఎస్సై హబీబ్**

**బోధన్, నిజామాబాద్ జిల్లా జులై 07(డీడీ9 వార్త) :**

మన ఊరు మన భద్రత.. మన బాధ్యత అనే నినాదంతో పట్టణ ప్రజల్లో చైతన్యం నింపేందుకు బోధన్ పోలీసులు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా పట్టణంలోని రద్దీగా ఉండే పాత బస్టాండ్ ఆవరణలో ఎస్సై హబీబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. మారుతున్న సాంకేతికతతో పాటు నేరస్తుల శైలి కూడా మారుతోందని దీనిని గమనించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన హితవు పలికారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. నేడు ప్రతి ఒక్కరి చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉండటంతో సైబర్ నేరగాళ్లు అమాయకులను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బ్యాంక్ ఖాతా వివరాలు, పిన్ నంబర్లు, ముఖ్యంగా ఓటీపీ లను ఎవరితోనూ పంచుకోవద్దని స్పష్టం చేశారు. తెలియని వ్యక్తులు పంపే మెసేజ్‌లు, ఈమెయిల్స్, ఆకర్షణీయమైన ఆఫర్ల లింకులను క్లిక్ చేయవద్దని ఆయన హెచ్చరించారు. ఒకవేళ పొరపాటున ఆన్‌లైన్ మోసానికి గురైతే అధైర్యపడకుండా, వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు కాల్ చేసి వివరాలు నమోదు చేయాలని సూచించారు. దీని వల్ల బాధితుల సొమ్మును రికవరీ చేసే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం ట్రాఫిక్ నిబంధనల ఆవశ్యకతపై మాట్లాడుతూ... రోడ్డు భద్రత అనేది ప్రతి పౌరుడి బాధ్యత అని గుర్తు చేశారు. ద్విచక్ర వాహనదారులు ప్రాణ రక్షణ కోసం తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనం నడిపేటప్పుడు సెల్ ఫోన్ మాట్లాడటం, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం వంటివి ప్రమాదకరమని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే జరిమానాలు కట్టాల్సి రావడమే కాకుండా, ప్రాణాపాయం కూడా సంభవించే అవకాశం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వాహనదారులు తమ వెంట డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ వంటి పత్రాలను ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, వాహనదారులు, పలువురు పోలీసు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఈ నెల 13న నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

**బోధన్, నిజామాబాద్ జిల్లా జులై 07(డీడీ9 వార్త) :**

జిల్లాలో 1 నుంచి 19 ఏళ్లలోపు పిల్లలందరికీ నులిపురుగుల నివారణ కోసం ఈ నెల 13న అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రాజశ్రీ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, కేజీబీవీలు, సోషల్, బీసీ, మైనారిటీ వెల్ఫేర్ హాస్టళ్లు మరియు మతపరమైన విద్యాసంస్థల్లో పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణపై మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు, మదర్సా ప్రతినిధులు మరియు సంక్షేమ శాఖ అధికారులకు జిల్లా స్థాయి శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజశ్రీ మాట్లాడుతూ... పిల్లల ఆరోగ్య రక్షణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రైవేట్ మరియు మతపరమైన పాఠశాలల్లో కూడా మాత్రల పంపిణీని తప్పనిసరి చేశామని స్పష్టం చేశారు. మాత్రల పట్ల ఎలాంటి అపోహలు వద్దని ఇవి తీసుకోవడం వల్ల నులిపురుగులు నశించి పిల్లల్లో పోషకాహార లోపాలు నివారించవచ్చని ఆమె వివరించారు. ఏదైనా కారణం చేత 13న మాత్రలు వేసుకోని పిల్లల కోసం ఈనెల 20న మలి విడత పంపిణీ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ అశోక్, ఇంచార్జ్ జిల్లా సంక్షేమ అధికారి సౌందర్య, ఎంఈఓ శ్రీనివాస్ రావు, డాక్టర్ శ్రావ్య, ఎస్ఓ రాజేశ్వర్, ఆర్బీఎస్కే మేనేజర్ సచిన్, డిప్యూటీ డెమో దుర్గారావు, డీహెచ్ఈ వెంకటేశ్, మనోహర్, డీపీఓ విశాల, డీడీఎం నారాయణ, ప్రోగ్రాం ఆఫీసర్లు, సీడీపీఓలు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**బోధన్, నిజామాబాద్ జిల్లా జులై 07(డీడీ9 వార్త) :**

విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం చేపట్టనున్న అభివృద్ధి పనులు, 11 కేవీ ఎక్స్‌ప్రెస్ ఫీడర్ నిర్వహణ పనులు మరియు చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనున్నట్లు ఏఈ నాయిని కృష్ణ తెలిపారు. ఈ మేరకు మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు బోధన్ పట్టణంలోని ఆచన్‌పల్లి, వినాయక్ నగర్, ఆటోనగర్, రుద్ర గ్రీన్‌లండ్స్, పెగడపల్లి రోడ్డు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన వెల్లడించారు. వినియోగదారులు గమనించి సహకరించాలని ఏఈ కోరారు.

# బోధన్ జిల్లా ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ పోస్టు భర్తీకి దరఖాస్తులు

**బోధన్, నిజామాబాద్ జిల్లా జులై 07(డీడీ9 వార్త) :**

బోధన్ జిల్లా ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ పోస్టును భర్తీ చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ తెలిపారు. నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నియామక ప్రక్రియ చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు జూలై 8 నుంచి 13వ తేదీ వరకు కార్యాలయ పనివేళల్లో బోధన్ జిల్లా ఆసుపత్రిలో లేదా నిజామాబాద్ డీసీహెచ్ఎస్ కార్యాలయంలో తమ దరఖాస్తులను సమర్పించాలని ఆయన కోరారు.

# ఓటరు నమోదులో ఇంచార్జీల చురుకైన పాత్ర

**బోధన్, నిజామాబాద్ జిల్లా జులై 07(డీడీ9 వార్త) :**

బోధన్ నియోజకవర్గంలో ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులు, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, గౌడ కార్పొరేషన్ అధ్యక్షులు, ఎస్ఐఆర్ నియోజకవర్గ ఇంచార్జ్ శేఖర్ గౌడ్ పిలుపునిచ్చారు. బోధన్ నియోజకవర్గంలోని పది బూత్‌లకు ఇద్దరు చొప్పున అబ్జర్వేషన్ ఇంచార్జీలను నియమిస్తూ మండలాల వారీగా బాధ్యతలను అప్పగించారు. ఈ బాధ్యతలను స్వీకరించిన వారిలో బోధన్ టౌన్ నుంచి బంటు సాయులు, అబ్దుల్ ముహీద్, షేక్ అర్బాజ్, గరవ కిషోర్, సాయిబాబా గౌడ్, గంభీర్‌పేట్ శ్రీను, దండు సంగ్రామ్, విష్ణువర్ధన్ రెడ్డి, సాయికృష్ణ ఉండగా, బోధన్ మండలంలో సర్గం పోతారెడ్డి, కోట గిరి రెడ్డి, ప్రకాష్ పటేల్, శరత్, రాజశేఖర్, తోట గంగాధర్, సి. సంజీవరెడ్డి, అడప పల్లెన్న నియమితులయ్యారు. సాలూర మండలంలో అల్లె రమేష్, నరేందర్ రెడ్డి, బి. రవి, సి.అశోక్, ఎడపల్లి మండలంలో కె.సత్యనారాయణ, ఈటింగ్ లింగం, కె.సంజయ్, రత్నాకర్, మొహమ్మద్ తాహెర్, విజయ్ గౌడ్, కిషోర్, అమానుల్లా, రెంజల్ మండలంలో ధనుంజయ్‌రాములు, కార్తీక్ యాదవ్‌సాయిరెడ్డి, ఫుర్ఖానుద్దీన్‌గంగా కిషన్, ఒడ్డేక మోహన్‌సురేందర్ గౌడ్, నవీపేట్ మండలంలో సంజీవరెడ్డి, ఎస్.కె. మూసా, అనిల్, రాజశేఖర్, నరేష్, గరీబు, రియాజ్, లింగారావు, గోలెమ్ అరుణ్, మహేందర్ గౌడ్ ఇంచార్జీలుగా వ్యవహరిస్తారు. నియమితులైన ఇంచార్జీలందరూ తమకు కేటాయించిన బూత్‌లలో బి.ఎల్.ఏ.ల సమన్వయంతో ఈ నెల 23వ తేదీ లోపు వంద శాతం ఓటరు నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని ఎస్ఐఆర్ నియోజకవర్గ కోఆర్డినేటర్, పీసీసీ సెలిగేట్ బెల్లిడిగ గంగా శంకర్ స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ పార్టీ తాడ్వాయి మండల నూతన అధ్యక్షుడు మంకీడి నరసింహ స్వామినీ

- **సన్మానించిన నార్లపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**తాడ్వాయి మండలం జూలై 06 (డిడి9 వార్త)**

SIR పై అప్రమత్తంగా ఉందాం మన ఓటును మనం కాపాడుకుందాం తాడ్వాయి మండలం , నార్లపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ తోలెం కృష్ణ ఆధ్వర్యంలో నూతన మండల అధ్యక్షుడు మంకిడి నరసింహ స్వామినీ శాలువాతో సత్కరించి సన్మానం చేసిన నార్లపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ SIR ప్రక్రియలో BLA లు కీలక పాత్ర పోషించాలని అన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతీ ఒక్కరూ ప్రజలకు SIR పై అవగాహన కల్పించాలని అన్నారు


ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్ర కోల తిరుపతి , ఉపసర్పంచ్ కట్కూరి భాస్కర్ రెడ్డి , గ్రామ కమిటీ అధ్యక్షులు రాపోలు సంజీవ రెడ్డి , సీనియర్ నాయకులు ఎనగంటి రామయ్య , ఎనగంటి లక్ష్మయ్య , కుక్కల ఉప్పలయ్య , రేపాక సంతోష్ రెడ్డి , చింత పండు భూపాల్ రెడ్డి , కారెంగుల రాంబాబు , మాజీ ఉప సర్పంచ్ తోలెం సమ్మయ్య , మాచర్ల రాజు , మొక్క దుర్గయ్య , ఆత్మ కమిటీ డైరెక్టర్ చీర్ల దుర్గయ్య , తుమ్మ థామస్ రెడ్డి , బండారి చంద్రయ్య , సింగిల్ విండో డైరెక్టర్ యానాల సిద్ధి రెడ్డి , సాదు చక్రపాణి , కోళ్ల వెంకన్న , నూనావత్ శ్రీను , నల్లమొక్క సమ్మయ్య , బొప్ప వినోద్ , మొక్క రాజు , ఎనగంటి రాము , ఎనగంటి సంజయ్ , సాయి కృష్ణ , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




# బోధన్‌లో ఘనంగా ఎమ్మార్పీఎస్ 33వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**బోధన్, నిజామాబాద్ జిల్లా జులై 07(డీడీ9 వార్త) :**

బోధన్ పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మేడి పాపన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి ఉద్యమ ప్రస్థానాన్ని గుర్తు చేసుకున్నారు. మాదిగ హక్కుల సాధన, సామాజిక న్యాయం కోసం ఎమ్మార్పీఎస్ చేస్తున్న పోరాటాలు అమోఘమని, ఈ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు పిలుపునిచ్చారు. సామాజిక సమానత్వం సాధించి, అణగారిన వర్గాలకు రాజ్యాధికారం దక్కే వరకు పోరాటం కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఐక్యంగా కదిలితేనే లక్ష్య సాధన సాధ్యమని నాయకులు ఉద్ఘాటించారు. కార్యక్రమ ముగింపులో కార్యకర్తలు "జై మాదిగ – జై జై మాదిగ", "ఎమ్మార్పీఎస్ వర్ధిల్లాలి" అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మందుగుల విద్యాసాగర్, అద్దంకి లింగన్న, వీరపురం పోశెట్టి, పల్లెపోగు రమేష్, కనక రాజు, రాజు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు



# సాలూరలో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

**బోధన్, నిజామాబాద్ జిల్లా జులై 07(డీడీ9 వార్త) :**

ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను దండోర సంఘం ఆధ్వర్యంలో సాలూర మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దండోర సంఘం గ్రామ అధ్యక్షులు ధమ్మన్ గావ్ సుభాష్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సామాజిక ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేస్తున్న పోరాటాలు అభినందనీయమని కొనియాడారు. అనంతరం మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి, అక్కడి వారందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సొక్కం రవి, ఇల్తెపు శంకర్, గడ్డం గంగులు, కేజీ గంగారాం, ఎమ్మార్పీఎస్ సీనియర్ జిల్లా నాయకులు లింబూరి లక్ష్మణ్, గడ్డం రమేష్, స్థానిక నాయకులు లింబయ్య, లాలయ్య, చంటి, సాయిలు, సంతోష్, చాందు, రవి, మరయ్య, పీరయ్య, పోశేట్టి, హరి తదితరులు పాల్గొన్నారు.




# సమ్మక్క–సారలమ్మ తల్లి మేడారం సన్నిధి నుండే కొమరం భీం సైన్యం ఘనంగా ప్రారంభం.

**తాడ్వాయి మండలం జూలై 06 (డిడి9 వార్త)**

జల్ జంగిల్ జమీన్ రక్షణే మా లక్ష్యం ఆదివాసీ అస్తిత్వ పరిరక్షణే మా సంకల్పం. కొమరం భీం వారసులారా ఆదివాసీ యువత, విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, గ్రామ పెద్దలు ఈ చారిత్రాత్మక ప్రారంభానికి మీరందరూ తప్పక విచ్చేసి విజయవంతం చేయాలని మీ అందరికీ హృదయపూర్వక ఆహ్వానం కొమరం భీం చూపిన పోరుబాటలో ఐక్యంగా నడుద్దాం, హక్కుల కోసం నిలబడదాం కొమరం భీం సైన్యం




# పంట సీజన్ ప్రారంభమైనందువల్ల పశువులను వదిలేయవద్దు

- **పశువుల యజమానులకు విజ్ఞప్తి చేసిన పర్ణశాల సర్పంచ్ వాగే ఖాదర్ బాబు**

**జూలై 7 డిడి 9 వార్త దుమ్ముగూడెం**

దుమ్ముగూడెం మండలం పర్ణశాల పంచాయతీలో పంటల సీజన్ ప్రారంభమైనందువల్ల రైతులు వరినారులు పత్తి విత్తనాలు ఇతర పంట విత్తనాలు వేసుకుంటున్న దృష్ట్యా పశువుల యజమానులు తమ పశువులను వదిలేయొద్దని రైతులకు పర్మశాల సర్పంచ్ వాగే ఖాదర్ బాబు విజ్ఞప్తి చేశారు



DD9 వార్త
తెలుగు దినపత్రిక
DD9 Vaartha
బుధవారం
08-07-2026
హైదరాబాద్



# 1/70 పెసా ఎల్టిఆర్ చట్టం ఎవరికోసం

- **ఏజెన్సీ ఏరియా మంగపేట మండల కేంద్రము లో ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 20 లో అక్రమ భవన నిర్మాణములు నిలుపుదల చేయాలని**
- **ఆదివాసి ప్రజాసంఘాల జాయింట్ జంక్షన్ కమిటీ మంగపేట మండల అధ్యక్షుడు పాలేబోయిన ఆదినారాయణ**

**మంగపేట జూలై 07డీడీ 9 వార్త**

ములుగు జిల్లా ఏజెన్సీ ఏరియా మంగపేట మండలంలోని ప్రభుత్వ భూములను కాపాడాలని తాహశీల్దార్ తోటి రవీందర్ ను కలిసి మెమోరాండం ఇచ్చిన ఆదివాసి ప్రజా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ చేయు విన్నపం ఏమనగా మంగపేట తాహసిల్దార్ కార్యాలయం చుట్టూ పక్కల గిరిజన ప్రాంతంలో గిరిజన చట్టాలు 1ఆఫ్59, 1ఆఫ్70 ఎల్టిఆర్, పెసా, చట్టాలకు విరుద్ధంగా ప్రభుత్వ భూమిని గతములో ఎమ్మార్వో ఆఫీస్ లో పనిచేసిన జూనియర్ అసిస్టెంట్లకు విఆర్ఓ లకు అటెండర్ వాచ్మెన్ లకు అప్పటి తాహసిల్దార్ సర్వేనెంబర్ 107/1 లో ఇంటి నిర్మాణం కొరకు ఇచ్చినారు అంటూ చెప్తున్నారు కానీ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వ భూమి ఎలా ఇస్తారు ఒక్క వెళ ఇస్తే సర్వే నెం 107/1 ఉండాలి కాని ఒక ప్రభుత్వ ఉద్యోగి ఎండి మున్వర్ అక్రమంగా గిరిజన చట్టాలకు విరుద్ధంగా ఈదులకుంట సర్వే నెంబర్ 20 చెరువు శిఖములో భవన నిర్మాణాలు ఎలా కడతారు కట్టిన భవన నిర్మాణాలను తొలగించి కడుతున్న భవన నిర్మాణాలను నిలుపుదల చేసి షెడ్యూల్ ఏరియాలో ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతూ ఇట్టి ప్రభుత్వ భూమిని నిరుపేదలైన ఆదివాసులకు ఇంటి స్థలాలకి ఇవ్వాలని మంగపేట తాహసిల్దార్ ని కోరుతున్నా ఆదివాసి ప్రజా సంఘాల జాయింట్ యాక్షన్ మంగపేట మండల కమిటీ ప్రధాన కార్యదర్శి తాటి నాగరాజు,అనేబోయిన సమ్మయ్య, గొప్ప చంద్రకాంత్, తదితరులు పాల్గొన్నారు,



# ఓటర్ల జాబితా సవరణ పై ప్రత్యేక దృష్టి సారించాలి

- **అర్హులైన ప్రతి ఒక్క ఓటు ను కాపాడుకోవాలి**
- **స్థానిక బిఎల్ఏ లతో ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బాడిశ నాగరమేష్**

**మంగపేట జూలై 07డీడీ 9 వార్త**

మంగపేట మండలం లోని రాజుపేట,బ్రాహ్మణ పల్లి, రామచంద్రునిపేట గ్రామాలలో ములుగు జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు ములుగు జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు బాడిశ నాగరమేష్ స్థానిక నాయకులతో కలిసి వారి గ్రామాలకు వెళ్లారు .కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ గ్రామాల్లో ఎలా జరుగుతుందనే వివరాలను స్థానిక బి ఎల్ ఏ లను,స్థానిక నాయకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాగరమేష్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు ఓటు అని,అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు ఓటరు జాబితా లో వుండేలా చూడాలని బీఎల్ఏ లకు తెలిపారు.అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ఓటర్స్ లో ఎవరైనా నిరక్షరాస్యులు ఉంటే వారి ఎన్యూమరేటర్ ఫారం నింపడానికి సహాయపడాలని ,అదేవిధంగా ఫారాలను నింపి ఇచ్చిన ఓటర్లను డిజిటల్ చేస్తున్నారా లేదా అని సంబంధిత (బిఎల్ఓ)అధికారులను అడిగి తెలుసుకోవాలని సూచించారు.చిన్న పొరపాటు జరిగిన ఓటు కోల్పోయే ప్రమాదం ఉందని కాబట్టి బీఎల్ఏ లు జాగ్రత్త గా ఉండాలని సూచించారు.

ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు యడ్లపల్లి నర్సింహారావు,రాజుపేట గ్రామకమిటీ మాజీ అధ్యక్షుడు చదలవాడ సాంబశివరావు,బ్రాహ్మణపల్లి గ్రామ కమిటీ మాజీ అధ్యక్షుడు పండా



శ్రీను ,రామచంద్రుని పేట గ్రామకమిటీ మాజీ అధ్యక్షుడు పగడాల వెంకన్న,బి ఎల్ ఏ లు కర్రీ శ్రీను,హుస్సేన్,చీమల నాగభూషణం,గొడుగు నరేష్,ఎర్ర వెంకటేష్,నాయకులు తోట చంద్రు ,పగిళ్ల నవీన్ , వేములవాడ రఘు ,సన్నాయిల పురుషోత్తం పెద్దబ్బులు ఎర్ర సాయిబాబు,నాంపల్లి మధు,భాస్కర్ సముద్రాల రాజశేఖర్ ,కౌసర్ పాషా,కొమరం పుల్లారావు,మండల సంతోష్,చీమల అశోక్,సోషల్ మీడియా వారియర్ మునిగేల నరేష్ తదితరులు పాల్గొన్నారు

# బాలల సదనం (చిల్డ్రన్ హోమ్)లో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు..

- **చిన్నారుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే పాయం.**

**మణుగూరు.జూలై 7(డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా, మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని శివలింగాపురం PHC సమీపంలో గల బాలల సదనం (చిల్డ్రన్ హోమ్) ను పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మంగళవారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులకు అందుతున్న వసతి, ఆహారం, విద్య, వైద్య సదుపాయాలు, పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం చిన్నారులతో ఆప్యాయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. బాలల సంరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ సేవలు ప్రతి చిన్నారికి సక్రమంగా అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశించారు. చిన్నారుల భవిష్యత్తు బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, మండల ముఖ్య నాయకులు, మైనారిటీ అధ్యక్షులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# దశదిశకర్మలకి ఆర్థిక సాయం అందించిన మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

- **మంగపేట మండల అధ్యక్షుడు చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో దశదినకర్మలకి 5000 ఆర్థిక సాయం అందించడం జరిగింది**

**మంగపేట జూలై 07డీడీ 9 వార్త**

. మంగపేట మండలం గంపోని గూడెం గ్రామానికి చెందిన దబకట్ల సమ్మయ్య భార్య సమ్మక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబాన్ని పరామర్శించి కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుందని మనోధైర్యం చెప్పి. దశదినకర్మలకి 5000 రూపాయలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య. జిల్లా నాయకులు తుడి భగవాన్ రెడ్డి. ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాద మల్లయ్య. మైనార్టీ సెల్ అధ్యక్షుడు టీవీ హీ దయతుల్లా. మాజీ ఎంపీటీసీ మండవ రామకృష్ణ. మంగపేట గ్రామ పార్టీ అధ్యక్షులు హుస్సేన్. జిల్లా యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఎడ్ల నరేష్. గూడూరు రంజిత్ తదితరులు పాల్గొన్నారు

# మణుగూరులో 36 మంది లబ్ధిదారులకు రూ.17.30 లక్షల విలువైన CMRF చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

**మణుగూరు.జూలై 7(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మణుగూరు మండలానికి చెందిన 36 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.17 లక్షల 30 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసానిస్తోందని అన్నారు. అత్యవసర వైద్య చికిత్సల కోసం ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం అనేక కుటుంబాలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు.

ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రజలకు అవసరమైన ప్రతి సందర్భంలో అందుబాటులో ఉండి సేవ చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య



నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, CMRF లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు మరియు అధికారులు పాల్గొన్నారు.



# విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యం...

- **మణుగూరు ZPHS గర్ల్స్ హైస్కూల్‌లో రూ.10 లక్షల అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.**

**మణుగూరు.జూలై 7(డి డి 9వార్త)**

పినపాక నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని మణుగూరు గాంధీ బొమ్మ సెంటర్‌లో ఉన్న ZPHS గర్ల్స్ హైస్కూల్లో రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న నిర్మాణ పనులకు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మంగళవారం నాడు భూమిపూజ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరచడం ద్వారా విద్యార్థినులకు నాణ్యమైన విద్యా వాతావరణాన్ని కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పాఠశాలల అభివృద్ధికి అవసరమైన నిధులను సమకూరుస్తూ విద్యారంగానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని, నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ విద్యాసంస్థను దశలవారీగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, మండల ముఖ్య నాయకులు, మైనారిటీ అధ్యక్షులు, మహిళా నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి జన్మదిన మరియు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా..

**పొడుతూరి కళ్యాణ్ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమం..**

**మణుగూరు.జూలై 7 (డి డి 9వార్త)**

పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదినం, మరియు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (MRPS) వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని మణుగూరు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పొడుతూరి కళ్యాణ్ బాబు మాదిగ ఆధ్వర్యంలో మంగళవారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం,అశోక్ నగర్ లో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి జన్మదినం మరియు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ప్రత్యేక అతిథిగా పాల్గొని ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించిన సమితి సింగారం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ గాండ్ల సురేష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాదిగల హక్కుల గురించి అలుపెరగని పోరాటం చేసిన గొప్ప నాయకుడు మందకృష్ణ మాదిగ అని, వారి సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి వారికి పద్మశ్రీ అవార్డు ఇవ్వడం జరిగిందని అన్నారు. వారి ఆశయ సాధనలో బడుగు బలహీన వర్గాలు కలిసి నడవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో... ముఖ్య అతిథులుగా MSP జిల్లా సహాయ కార్యదర్శి కొమ్ము హుస్సేన్ మాదిగ. అర్ర కనకన్న మాదిగ, బొమ్మల వెంకటేశ్వర్లు మాదిగ, ఉప్పరపల్లి నాగరాజు మాదిగ, తేలూరు నాగయ్య మాదిగ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# కార్యదర్శి డి శ్రీకాంత్ కు ఘనంగా వీడ్కోలు పలికిన... సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులు...

- **శ్రీకాంత్ సేవలను అభినందించి ధన్యవాదాలు & శుభాకాంక్షలు తెలియజేసిన ప్రజా ప్రతినిధులు.**

**మణుగూరు.జూలై 7 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా మణుగూరు మండలం,సమితి సింగారం గ్రామపంచాయతీ కార్యదర్శిగా సేవలందించి సాధారణ బదిలీపై పాల్వంచ మండలం సంఘం గ్రామపంచాయతీకి కార్యదర్శిగా వెళ్లిన కార్యదర్శి డి శ్రీకాంత్ ను ఘనంగా శాలువాలతో సన్మానించి అభినందించి ధన్యవాదాలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సమితి సింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, వార్డు సభ్యులు బర్మావత్ నరసింహారావు, మాదాడి, వేర్పుల నరేష్, కోలపిన్ని మానస, బిరుదు రాజుల శ్రీదేవి, ఎస్కే కరిష్మా, పంచాయతీ కార్యదర్శి జక్కుల అశోక్, సిబ్బంది రాము, సుధీర్, రాఘవమ్మ తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారుల ఆరోగ్యమే భవిష్యత్‌కు బలమైన పునాది..

- **శివలింగాపురం అంగన్‌వాడీ కేంద్రంలో 'తొలిముద్ద' కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.**

**మణుగూరు.జూలై 7 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా, మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని శివలింగాపురం గ్రామ PHC పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన 'తొలిముద్ద' కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు పోషకాహారం అందించి, వారి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రంలో అందుతున్న సేవలు, పోషకాహార పంపిణీ, చిన్నారుల సంక్షేమ కార్యక్రమాల అమలుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, "చిన్నారుల జీవితంలో తొలి ఐదేళ్లు అత్యంత కీలకమైనవి. ఈ దశలో సరైన పోషకాహారం అందితేనే వారి శారీరక, మానసిక వికాసం మెరుగ్గా ఉంటుంది. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా నాణ్యమైన పోషకాహారం, ఆరోగ్య సేవలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది. చిన్నారుల ఆరోగ్యం, విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం ద్వారా బలమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుంది. ప్రజలకు అవసరమైన ప్రతి సంక్షేమ పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేస్తూ ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సేవలు అందేలా నిరంతరం కృషి చేస్తాము" అని



తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ఐసీడీఎస్ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, మండల ముఖ్య నాయకులు, మైనారిటీ అధ్యక్షులు, మహిళా నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తల్లులు, చిన్నారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నిధులు ఎక్కడ..? రోడ్లు ఎప్పుడు..?

- **ప్రజలను మభ్యపెట్టడం మానాలి ..**
- **వెంటనే రోడ్ల మరమ్మతులు చేపట్టాలి..**
- **భద్రాద్రి ఇసుక లారీలను అడ్డుకుంటాం.. భారీ ఉద్యమానికి సిద్ధం..**
- **సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి బి. రెడ్డి సాంబశివ హెచ్చరిక..**

**జూలై 07 డిడి 9 వార్త వెంకటాపురం.**

భద్రాచలం-వెంకటాపురం ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసమై ప్రజలు నిత్యం ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్నా, రోడ్ల మరమ్మతుల పేరుతో ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు చేస్తున్న ప్రకటనలు కేవలం మాటలకే పరిమితమయ్యాయని సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి బి. రెడ్డి సాంబశివ తీవ్ర విమర్శలు చేశారు. మంగళవారం ఆలుబాక గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, చర్ల నుంచి వెంకటాపురం వరకు 45 కిలోమీటర్ల ప్రధాన రహదారి ఇసుక లారీల అధిక రాకపోకలతో గుంతలమయంగా మారిందన్నారు. వర్షపు నీటితో గుంతలు కనిపించక ప్రమాదాలు పెరుగుతున్నాయని, అత్యవసర సేవలు, విద్యార్థులు, ఉద్యోగులు, గర్భిణులు, రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.

రోడ్ల మరమ్మతులకు నిధులు కేటాయించామని ప్రకటించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఆ నిధులు ఎక్కడ ఖర్చు చేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. నిధులు విడుదలై ఉంటే పనులు ఎందుకు ప్రారంభం కాలేదని ప్రశ్నించారు. ప్రజలను ప్రకటనలతో మభ్యపెట్టడం కాకుండా వెంటనే రోడ్ల మరమ్మతులు చేపట్టాలని కోరారు.

గతంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ఇసుక లారీలు వెంకటాపురం మీదుగా వస్తే చర్యలు తీసుకుంటామని ప్రకటించిన ఎమ్మెల్యే, ఇప్పుడు అదే లారీలను యథేచ్ఛగా అనుమతించడం వెనుక కారణం ఏమిటని ప్రశ్నించారు. వేలాది ఇసుక లారీల రాకపోకలే రహదారి



ధ్వంసానికి ప్రధాన కారణమని ఆరోపించారు. ఇకపై భద్రాద్రి నుంచి వచ్చే ఇసుక లారీలు వెంకటాపురం మీదుగా వస్తే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అడ్డుకుంటామని, రోడ్ల మరమ్మతులు వెంటనే ప్రారంభించకపోతే ప్రజలతో కలిసి భారీ ఆందోళనలు, రాస్తారోకోలు, నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ప్రజల ప్రాణాల కంటే ఇసుక రవాణాకే ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వడం దురదృష్టకరమని మండిపడ్డారు.

ఈ సమావేశంలో మండల కార్యదర్శి గ్యానం వాసు, జిల్లా కమిటీ సభ్యులు వంక రాములు, కట్ల నరసింహాచారి, నాయకులు వీరవేణి, దేవమణి, కృష్ణ, రాంబాబు, ఇర్పా శీను, కాపుల వెంకటేశ్వర్లు, ఆదినారాయణ, కుమ్మరి శీను, రౌతు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. ఈ వెర్షన్ వార్తాపత్రికల్లో ప్రచురించేలా మరింత దూకుడైన, రాజకీయ విమర్శలతో కూడిన శైలిలో రూపొందించబడింది.

# గిరిజన సంక్షేమ కమిటీ చైర్మన్‌గా పాయం వెంకటేశ్వర్లు నియామకం..

- **తెలంగాణ శాసనసభ కీలక బాధ్యతలు అప్పగింత..**
- **గిరిజన అభ్యున్నతే ధ్యేయమని స్పష్టం చేసిన ఎమ్మెల్యే పాయం.**

**మణుగూరు.జూలై 7 (డి డి 9వార్త)**

తెలంగాణ రాష్ట్రంలోని గిరిజనుల సంక్షేమం, అభివృద్ధికి మరింత వేగం తీసుకురావాలనే లక్ష్యంతో తెలంగాణ శాసనసభ కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ శాసనసభ అసెంబ్లీ మరియు రిజిస్టర్డ్ షెడ్యూల్డ్ తెగల ట్రైబల్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్‌గా పాయం వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ శాసనసభ స్పీకర్ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలోని షెడ్యూల్డ్ తెగల ప్రాంతాల్లో సంక్షేమ పథకాల అమలు, గిరిజనుల సమస్యలపై సమగ్ర అధ్యయనం, అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణ, ప్రభుత్వానికి అవసరమైన సూచనలు చేయడం వంటి కీలక బాధ్యతలను ఈ కమిటీ నిర్వహించనుంది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. గిరిజనులకు నాణ్యమైన విద్య, మెరుగైన వైద్య సేవలు, స్వచ్ఛమైన తాగునీరు, మెరుగైన రహదారులు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తానని స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న గిరిజన సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో చేరేలా క్షేత్రస్థాయిలో విస్తృత పర్యటనలు నిర్వహించి అధికారులతో సమీక్ష సమావేశాలు చేపడతామని వెల్లడించారు. అలాగే కమిటీ ఆధ్వర్యంలో మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాలను నిర్వహించి గిరిజనుల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని చెప్పారు.గిరిజన ప్రాంతాల అభివృద్ధి, సంక్షేమ పథకాల సమర్థ అమలు, ప్రజల సమస్యల పరిష్కారంలో కమిటీ కీలక పాత్ర పోషిస్తుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది. పాయం వెంకటేశ్వర్లుకు ఈ కీలక బాధ్యతలు అప్పగించడంపై గిరిజన సంఘాలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు



తెలియజేస్తున్నారు.

# రోగులకు మెరుగైన వైద్యం అందించండి

- **ఏరియా ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు చేపట్టిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు**
- **సౌకర్యాలపై రోగులతో ఆరా.. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక**

**భద్రాచలం , జూలై 7 (డిడి9 వార్త):**

భద్రాచలంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు, అత్యవసర విభాగం, వార్డులు, మందుల లభ్యత, పారిశుధ్యం, తాగునీరు మరియు మరుగుదొడ్ల నిర్వహణపై ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు.

ఈ సందర్భంగా చికిత్స కోసం వచ్చిన రోగులు, వారి సహాయకులతో నేరుగా మాట్లాడి, ఆసుపత్రిలో అందుతున్న సేవల గురించి ఎమ్మెల్యే ఆరా తీశారు. అనంతరం వైద్యాధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన వైద్య సేవలు అందేలా చూడాలని, ఆసుపత్రిలో అత్యవసర మందులు, వైద్య పరికరాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. అత్యవసర సేవల విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు.



## జీఎం ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో "తేజస్ వర్క్‌షాప్" విజయవంతం

- **ముఖ్య అతిథిగా పాల్గొన్న ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాధం ప్రవీణ్**

**డీ డీ 9 వార్త, ములుగు :**

జీఎం ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో "తేజస్ వర్క్‌షాప్" ములుగు జిల్లా రాయల్ ప్లాజాలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జీఎం ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ శ్రీ సిద్ధార్థ రెడ్డి అధ్యక్షత వహించగా, ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాధం ప్రవీణ ్ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ వర్క్‌షాప్‌లో డిపిఐఐటి ప్రతినిధులు వర్చువల్ విధానంలో పాల్గొని ఆవిష్కరణలు, పారిశ్రామిక అభివృద్ధి, స్టార్టప్‌లకు అందుబాటులో ఉన్న అవకాశాలు, కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహక కార్యక్రమాలపై విలువైన సమాచారాన్ని అందించారు. ఈ సందర్భంగా జీఎం ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ శ్రీ సిద్ధార్థ రెడ్డి గారు మాట్లాడుతూ,* నూతన ఆవిష్కరణలు, సాంకేతికత వినియోగం, యువతలో వినూత్న ఆలోచనలను ప్రోత్సహించడం ద్వారా రాష్ట్రం, దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని సూచించారు.

బాధం ప్రవీణ ్మాట్లాడుతూ, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల్లో విలువ ఆధారిత ఉత్పత్తులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, యువ పారిశ్రామికవేత్తల భాగస్వామ్యం పెరగడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. అలాగే ప్రభుత్వ శాఖలు అందిస్తున్న పథకాలు, శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో టి జి ఐ సి నుండి రమేష్ , రిచ్ నుండి చరణ్, ఎం ఎస్ ఎం ఈ నుండి ధనుంజయ్ , రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కోశాధికారి మోహన్, డి ఆర్ డి ఎ ఎ పి డి శ్రీనివాస్ , డి పి ఎం దేవానందం , వహీద్ , సలీం మరియు స్వయం సహాయక సంఘాల మహిళలు, పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు, రైస్ మిల



# బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులకు - అత్యవసర సూచనలు చేసిన..

**బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పినపాక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు.**



**మణుగూరు.జూలై 6 (డి డి 9వార్త)**

బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, మండల ఇన్‌చార్జిలు, ముఖ్య నాయకులు, బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలకు, రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న SIR (Special Intensive Revision) కార్యక్రమం అత్యంత కీలకమైనదని, ఈ కార్యక్రమాన్ని పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. కాబట్టి ప్రతి ఒక్కరూ పూర్తి బాధ్యతతో క్షేత్రస్థాయిలో పనిచేయాలి అని బిఆర్ఎస్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు రేగా కాంతారావు విజ్ఞప్తి చేశారు. రేపటి నుండి ప్రతి మండల నాయకుడు తమ పరిధిలో కనీసం 3 నుండి 4 బూతులను ప్రత్యక్షంగా పర్యవేక్షించాలి. ప్రతిరోజూ ఆయా బూత్‌లకు వెళ్లి అక్కడ జరుగుతున్న ప్రక్రియను పరిశీలిస్తూ, బూత్ లెవల్ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని,

ప్రతి ఇంటికి ఎన్యుమరేషన్ ఫారాలు అందాయా లేదా అనే విషయాన్ని తప్పనిసరిగా పరిశీలించి,ఇంకా ఫారాలు అందని కుటుంబాలు ఉంటే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారికి ఫారాలు అందేలా చర్యలు తీసుకోవాలి అని ఆయన అన్నారు.

ఎన్యుమరేషన్ ఫారాలు నింపే విషయంలో ఎలాంటి తొందర పడవద్దు అని,ముందుగా అసలు ఫారానికి ఒక జిరాక్స్ కాపీ తీసుకొని, దానిపై పూర్తి వివరాలు రాసి, అన్ని వివరాలు సరిగా ఉన్నాయా లేదా ఒకటికి రెండుసార్లు పరిశీలించుకుని, ఎలాంటి తప్పులు లేవని నిర్ధారించుకున్న తర్వాత మాత్రమే అసలు ఎన్యుమరేషన్ ఫారాన్ని శుభ్రంగా, స్పష్టంగా నింపాలి అని ఆయన పేర్కొన్నారు.చిన్న పొరపాటు కూడా భవిష్యత్తులో ఇబ్బందులకు కారణం కావచ్చు కాబట్టి ప్రతి ఫారాన్ని అత్యంత జాగ్రత్తగా పూర్తి చేయాలి.

అలాగే ప్రతి బూత్‌లో కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, అభ్యంతరాలు, తొలగింపులు వంటి ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలి. అర్హులైన ఒక్క ఓటరికి కూడా అన్యాయం జరగకుండా పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి అని సూచించారు.

ఎక్కడైనా నిర్లక్ష్యం, అవకతవకలు లేదా ప్రజలకు ఇబ్బందులు కనిపిస్తే వెంటనే జిల్లా నాయకత్వానికి సమాచారం అందించాలి.

ప్రతి మండల నాయకుడు ఈ కార్యక్రమాన్ని వ్యక్తిగత బాధ్యతగా తీసుకొని ప్రతిరోజూ పర్యవేక్షించాలి. ప్రతి బూత్‌లో పార్టీ తరఫున సమర్థవంతమైన సమన్వయం ఉండేలా చర్యలు తీసుకోవాలి.

ప్రజల ఓటు హక్కును కాపాడటం మన అందరి బాధ్యత. ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేసి SIR కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## వర్షా కాల వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి..

**జూలై07 డిడి 9 వార్త వెంకటాపురం.**

మంగళవారం ఎదిరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తల సమావేశం వైద్యాధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ వర్షాకాలంలో సంభవించే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ప్రతి వారం రెండు రోజుల పాటు డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించి దోమల నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు.

గర్భిణీల్లో ప్రసవ తేదీ సమీపంలో ఉన్న వారిని ముందస్తుగా గుర్తించి, ప్రసవానికి ఒక రోజు ముందే వైద్యశాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆశా కార్యకర్తలకు సూచించారు. అలాగే వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది ఇంటింటి మలేరియా సర్వే నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు.

జూలై 13న నిర్వహించే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలను గుర్తించి అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలలు మరియు గ్రామాల్లో నులిపురుగుల నివారణ మాత్రలు అందించాలని తెలిపారు. కార్యక్రమానికి హాజరుకాలేని వారికి జూలై 20న నిర్వహించే మాప్‌అప్ కార్యక్రమం ద్వారా తప్పనిసరిగా మాత్రలు అందజేయాలని సూచించారు.

నులిపురుగుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, భోజనం చేసే ముందు మరియు మలవిసర్జన అనంతరం సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా చెప్పులు ధరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం ప్రతి అంగన్‌వాడీ కేంద్రం, పాఠశాల మరియు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో నిర్వహించబడుతుందని తెలిపారు.

ఈ సమావేశంలో వైద్యాధికారులు డాక్టర్ భాస్కర్, పవన్ కళ్యాణ్, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్యశ్రీ సేవల విస్తరణలో మంద కృష్ణ ఉద్యమం కీలకం..

**జూలై07 డిడి9 వార్త వెంకటాపురం.**

మండల కేంద్రంలో మంగళవారం ఎమ్మార్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) 32వ ఆవిర్భావ దినోత్సవం, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యాసం రమేష్ మాదిగ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి, అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపారు.

ఈ సందర్భంగా యాసం రమేష్ మాదిగ మాట్లాడుతూ, పేద చిన్నారుల గుండె శస్త్ర చికిత్సల కోసం ఉద్యమించి వారి బాధలను సమాజ సమస్యగా మార్చిన ప్రజానాయకుడు మంద కృష్ణ మాదిగ అని కొనియాడారు. చిన్నారుల గుండె ఆపరేషన్ల కోసం ఆయన చేపట్టిన నిరంతర పోరాటం ఫలితంగానే ఆరోగ్యశ్రీ సేవలు ప్రజలకు మరింత చేరువయ్యాయని అన్నారు. సామాజిక న్యాయం,



సమాన హక్కుల సాధన కోసం ఎమ్మార్పీఎస్ నిరంతరం పోరాడుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గుగ్గిళ్ల నరేంద్ర మాదిగ, వేల్పుల మల్లేష్ మాదిగ, యాసం మహేష్ మాదిగ, కోగిల మల్లికార్జున్, చెన్నం గౌతం మాదిగ, చిట్యాల సాగర్ మాదిగ, తిప్పనపల్లి వెంకటేష్ మాదిగ, చెన్నం శివ మాదిగ, వేల్పుల వెంకటేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల భద్రతకు ముప్పు: సీఐటీయూ

- **రక్షణ పరికరాల కొనుగోలులో జాప్యం**
- **పని పరిస్థితులపై జీడీకే-1, జీడీకే-11 గనుల్లో సీఐటీయూ పరిశీలన.. మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్**

**పెద్దపల్లి బ్యూరో, జూలై 07(డీడీ9 వార్త):**

సింగరేణి సంస్థలో కార్మికులకు అవసరమైన రక్షణ పరికరాల కొనుగోలులో తీవ్ర జాప్యం జరుగుతోందని, దీంతో కార్మికుల భద్రతతో పాటు ఉత్పత్తిపై కూడా ప్రతికూల ప్రభావం పడుతోందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ ఆర్జీవన్ శాఖ కార్యదర్శి మెండె శ్రీనివాస్ ఆరోపించారు.
సోమవారం సీఐటీయూ ఆర్జీవన్ బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో జీడీకే1 ఇంక్లైన్, జీడీకే11 ఇంక్లైన్ గనుల్లో పని పరిస్థితులు, రక్షణ పరికరాల లభ్యతపై కార్మికులతో మాట్లాడి వివరాలు సేకరించారు.
ఈ సందర్భంగా మెండె శ్రీనివాస్ మాట్లాడుతూ.... సంస్థ లాభాల్లో ఉన్నప్పటికీ కార్మికుల భద్రతకు అవసరమైన రక్షణ పరికరాలు, పని సామగ్రి అందుబాటులో లేకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. కోల్ కట్టర్లకు అవసరమైన బిట్లు గత ఆరు నెలలుగా అందడం లేదని, ట్యాబ్ లైన్ ఎక్స్చేంజ్‌కు అవసరమైన పరికరాలు కూడా లేక లైన్‌మెన్‌లు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.
గనుల్లో తగినంత గాలి, తాగునీటి సౌకర్యాలు లేక కార్మికులు అనారోగ్యానికి గురవుతున్నారని, ఎస్‌డీఎల్, ఎల్‌హెచ్‌డీ వంటి వాహనాలు సర్వీస్ గడువు ముగిసినా వాటితోనే ఉత్పత్తి కొనసాగించాల్సి వస్తోందని ఆరోపించారు. స్పేర్ పార్ట్స్ కొనుగోలులో కూడా యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. సింగరేణి సంస్థకు



రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన సుమారు రూ.56 వేల కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో సంస్థ ఆర్థిక పరిస్థితిపై ప్రభావం పడుతోందని, దాని ఫలితంగా కార్మికుల భద్రత, ఉత్పత్తి కార్యకలాపాలు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి బకాయిలు వెంటనే వసూలు చేసి, కార్మికుల భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఆర్జీవన్ బ్రాంచ్ గౌరవాధ్యక్షుడు ఆరెపల్లి రాజమౌళి, కార్యదర్శి మెండె శ్రీనివాస్, పెద్దపల్లి శశికిరణ్, జంగపల్లి మల్లేష్, శ్రావణ్ కుమార్, నవీన్ కుమార్, ఇప్పలపల్లి సతీష్, శివ, పోలేటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభావిత గ్రామాల్లో పర్యావరణ పరిరక్షణ పనుల పరిశీలన

- **సింగరేణి అభివృద్ధి కార్యక్రమాలపై డాక్యుమెంటరీ చిత్రీకరణ..**
- **గ్రామాల్లో అధికారుల పర్యటన**

**పెద్దపల్లి బ్యూరో, జూలై 07(డీడీ9 వార్త):**

ఆర్జీ3 డివిజన్ పరిధిలోని ప్రభావిత గ్రామాల్లో చేపడుతున్న పర్యావరణ పరిరక్షణ, అభివృద్ధి పనులను మంగళవారం సింగరేణి అధికారుల బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను డాక్యుమెంటరీ రూపంలో చిత్రీకరించారు.
ఆర్జీ3 ఎన్విరాన్‌మెంట్ ఏజీఎం పార్థిరెడ్డి రాజిరెడ్డి, ఓసీపీ1 ఏజీఎం కొలగూర కిషన్, అడిషనల్ మేనేజర్ కోలా శ్రీనివాస్, కార్పొరేట్ అడిషనల్ మేనేజర్లు టాకిరి శంకర్, వేముల తిరుపతి, డైరెక్టర్ విశాల్ బృందం రత్నాపూర్, పన్నూరు, జూలపల్లి, ములకలపల్లి, లద్నాపూర్, సీ5 క్యాంప్ ప్రాంతాల్లో పర్యటించింది. ఈ సందర్భంగా గ్రామాల ప్రస్తుత పరిస్థితులు, సింగరేణి సంస్థ నిధులతో చేపడుతున్న పర్యావరణ పరిరక్షణ, మౌలిక వసతుల అభివృద్ధి పనులను పరిశీలించి వీడియో రూపంలో చిత్రీకరించారు. ఈ డాక్యుమెంటరీ ద్వారా సింగరేణి సంస్థ చేపడుతున్న సామాజిక బాధ్యత సి ఎస్ ఆర్ కార్యక్రమాలు, గ్రామాభివృద్ధి చర్యలను ప్రజలకు పరిచయం చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పల్లె ప్రతిమా పీవీ రావు, చిందం మహేష్, మాజీ ఎంపీటీసీ ధర్మల సంపత్, బాద్రాపు ప్రశాంత్, సందేవెన కుమార్, పబ్బా మొగిలి, సోమారపు కనకయ్య, భోగే సతీష్, జక్కుల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.





# స్వచ్ఛ రామగుండం నిర్మాణంలో ప్రజలంతా భాగస్వాములు కావాలి: మేయర్ మహంకాళి స్వామి

- **చెత్తను రోడ్లు, కాలువల్లో వేస్తే జరిమానాలు తప్పవు..**
- **ఉదయ్‌నగర్–పవర్ హౌస్ కాలనీలో వార్డు పర్యటన**

**పెద్దపల్లి బ్యూరో, జూలై 07(డీడీ9 వార్త):**

అందమైన, పరిశుభ్రమైన రామగుండం నగర నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి పిలుపునిచ్చారు. వార్డు సందర్శన కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయ్‌నగర్ పవర్ హౌస్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ కంకణాల మౌనికతో కలిసి పర్యటించి ప్రజా సమస్యలను పరిశీలించారు.
ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.... నగర పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ గత ఐదు నెలలుగా డ్రైనేజీల్లో పూడికతీత పనులు చేపడుతున్నప్పటికీ, కొందరు అదే కాలువల్లో చెత్త వేయడం వల్ల సమస్య మళ్లీ తలెత్తుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే పలుమార్లు అవగాహన కల్పించినప్పటికీ మార్పు రాకపోవడంతో ఇకపై చెత్తను రోడ్లు, కాలువల్లో వేసే వారిపై జరిమానాలు విధించాల్సి వస్తుందని హెచ్చరించారు.
నెలకు కేవలం రూ.50 చెల్లిస్తే ఇంటి వద్ద నుంచే చెత్త సేకరణ సౌకర్యం అందుబాటులో ఉందని, అయినప్పటికీ బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం సరికాదన్నారు. స్వచ్ఛ రామగుండం లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.
గతంలో నిర్లక్ష్యానికి గురైన నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావడానికి ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ కృషి చేస్తున్నారని, ప్రజల సహకారం కూడా అవసరమని పేర్కొన్నారు.
గంగానగర్ ఫ్లైఓవర్ సర్వీస్ రోడ్డుకు ఇబ్బందిగా మారిన అక్రమ నిర్మాణాలను ప్రత్యేక డ్రైవ్ ద్వారా తొలగించామని, రహదారికి అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడంతో పాటు రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలను తరలించాలని టీజీ ఎన్పీడీసీఎల్ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. పదేళ్లుగా శుభ్రం చేయని ప్రధాన కాలువల్లో యంత్రాల సహాయంతో పూడిక తొలగించి పరిశుభ్రం చేసినట్లు వివరించారు.
ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డీఈఈ శ్రీకాంత్, ఏఈ తేజస్విని, టీపీఎస్ నవీన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగభూషణం, జూనియర్ అసిస్టెంట్ చంద్రారెడ్డి, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ మధుకర్, శానిటరీ జవాన్ సోమేష్, వాటర్ సప్లై సూపర్వైజర్ శశికుమార్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# జీడీకే-11 ఇంక్లైన్ గనిలో వర్షా కాల ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం

- **డెంగీ, మలేరియా నివారణతో పాటు వ్యక్తిగత భద్రతా చర్యలపై కార్మికులకు వైద్య అధికారుల సూచనలు**

**పెద్దపల్లి బ్యూరో, జూలై 07(డీడీ9 వార్త):**

రామగుండం1 ఏరియా జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ ఆదేశాల మేరకు, ఏరియా ఆసుపత్రి డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో జీడీకే11 ఇంక్లైన్ గనిలో కార్మికులకు వర్షాకాల ఆరోగ్య జాగ్రత్తలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా హెల్త్ ఆఫీసర్ డా. కె. పద్మ మాట్లాడుతూ.... వర్షాకాలంలో డెంగీ, చికున్‌గున్యా, మలేరియా, వైరల్ జ్వరాలు, జలుబు, దగ్గు వంటి వ్యాధులు ఎక్కువగా ప్రబలే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ లేకుండా చూడడం ద్వారా దోమల వ్యాప్తిని నివారించవచ్చని తెలిపారు.
మరిగించి చల్లార్చిన తాగునీరు వినియోగించడం, తాజాగా వండిన ఆహారం తీసుకోవడం, పౌష్టికాహారం ద్వారా రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. జ్వరం, శరీర నొప్పులు, తలనొప్పి, అలసట వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు.
వర్షం సమయంలో బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు లేదా రైన్‌కోట్ ఉపయోగించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి జాగ్రత్తగా ప్రయాణించాలని సూచించారు. గని కార్మికులు విధుల నిర్వహణలో వ్యక్తిగత భద్రతా పరికరాలు తప్పనిసరిగా ధరించాలని, భద్రతా నిబంధనలు పాటించాలని సూచించారు.
కార్యక్రమం అనంతరం కార్మికులు వర్షాకాల ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన పలు సందేహాలను వైద్య అధికారులను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జీడీకే11 ఇంక్లైన్ గని మేనేజర్ మాథ్యూస్ జాన్సన్, గ్రూప్ ఇంజనీర్ నారాయణమూర్తి, పిట్ ఇంజనీర్ డి. శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ వి. లక్ష్మీనారాయణ, సంక్షేమ అధికారి రవీందర్, ఏఐటీయూసీ అసిస్టెంట్ పిట్ సెక్రటరీ జి. నరేష్, ఇతర అధికారులు, సూపర్వైజర్లు, కార్మికులు పాల్గొన్నారు.




# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం ఎప్పుడు

## ఎన్నికల హామీలు అమలు చేయాలని బీజేపీ డిమాండ్

**పెద్దపల్లి బ్యూరో, జూలై 07(డీడీ9 వార్త):**

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను ఎన్నికల సమయంలో ప్రధాన హామీలుగా ప్రస్తావించిన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలుపై నిర్లక్ష్యం వహించాయని బీజేపీ పెద్దపల్లి జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ ఆరోపించారు.
సింగరేణిలో శాశ్వత ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్న వేలాది మంది కాంట్రాక్ట్ కార్మికులు ఇప్పటికీ తక్కువ వేతనాలు, పరిమిత సంక్షేమ సౌకర్యాలతోనే విధులు నిర్వర్తిస్తున్నారని అన్నారు. కోల్ ఇండియా సంస్థల్లో అమలవుతున్న ప్రమాణాలకు అనుగుణంగా కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయమైన వేతనాలు అమలు చేయాలని ప్రభుత్వం, యాజమాన్యాన్ని కోరారు. సింగరేణిలో పనిచేస్తున్న



సెక్యూరిటీ గార్డులకు పూర్తి స్థాయి ఈఎస్ఐ వైద్య సౌకర్యాలు కల్పించాలని, వారి కుటుంబాలకు మెరుగైన ఆరోగ్య భద్రత అందించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన హామీలను విస్మరించడం సరికాదని, కాంట్రాక్ట్ కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత, వేతనాల అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెంటినరీ కాలనీ పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్, మెరుగు శ్రీకాంత్, దొంతుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణిలో రక్షణ, ఉత్పత్తి పరికరాల కొరతను వెంటనే నివారించాలి: ఏఐటియుసి

- **రూ.56 వేల కోట్ల బకాయిలు విడుదల చేయాలని డిమాండ్.. వివిధ గనులు, విభాగాల అధికారులకు వినతిపత్రాలు**

**పెద్దపల్లి బ్యూరో, జూలై 07(డీడీ9 వార్త):**

సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.56 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేసి, కార్మికులకు అవసరమైన రక్షణ, ఉత్పత్తి పరికరాల కొరతను తక్షణమే నివారించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది.
ఈ మేరకు మంగళవారం ఆర్జీ1 ఏరియాలోని గనులు, ఓసీపీ5, వివిధ విభాగాల అధికారులకు ఏఐటియుసి ఆర్జీ1 బ్రాంచ్ ఆధ్వర్యంలో వినతిపత్రాలు అందజేశారు.
ఈ సందర్భంగా ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచ్ కార్యదర్శి రంగు శ్రీను మాట్లాడుతూ, యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే సంస్థకు రావాల్సిన బకాయిలు వసూలు కాక, కార్మికులకు అవసరమైన భద్రతా పరికరాలు, ఉత్పత్తి సామగ్రి కొరత తీవ్రంగా ఏర్పడిందని ఆరోపించారు.
డ్రిల్ రాడ్లు, డ్రిల్ బిట్లు, చెమ్మసులు, డాగ్ నైల్స్, గిరిమిట్లు, టెక్నీషియన్ల పనిముట్లు, ట్యూబ్ లైట్లు వంటి ఉత్పత్తి సామగ్రితో పాటు బూట్లు, గ్లౌజులు, హెల్మెట్లు, క్యాప్ లాంపులు, జీఐ క్యానిస్టర్లు, బెల్ట్ క్యానిస్టర్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు, షాట్ ఫైరర్ కేబుళ్లు వంటి కీలక భద్రతా పరికరాలు అందుబాటులో లేవని పేర్కొన్నారు.
విడిభాగాలు, పనిముట్ల కొరత కారణంగా ఉత్పత్తి లక్ష్యాలు దెబ్బతింటున్నాయని, పాతబడిన యంత్రాలతో పనిచేయడం వల్ల ఆపరేటర్లు నడుము నొప్పితో పాటు ఇతర ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సేఫ్టీ కమిటీ, మైన్స్ కమిటీ, ట్రైపార్టైట్ సమావేశాల్లో పలుమార్లు ఈ సమస్యలను ప్రస్తావించినప్పటికీ పరిష్కారం లభించలేదని విమర్శించారు.
సింగరేణి అభివృద్ధిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆరోపించిన వారు, సమస్యలను వెంటనే పరిష్కరించి కొత్త యంత్రాలు, అవసరమైన ఉత్పత్తి, భద్రతా పరికరాలను సమకూర్చాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్మికులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ1 బ్రాంచ్ నాయకులు మాదన మహేష్, సంకె అశోక్, బోగ సతీష్‌బాబు, గండి ప్రసాద్, సిద్దమల్ల రాజు, ఎం. చక్రపాణి, దొంత సాయన్న, చెప్యాల భాస్కర్, పిట్ కార్యదర్శులు మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న, గుర్రం ప్రభుదాస్, నాయిని శంకర్, బలుసు రవి, బండి మల్లేష్, గొడిశెల నరేశ్, చంద తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ధర్మ ప్రచారమే లక్ష్యంగా ఏబీఏపీ అన్నపూర్ణ కాలనీ బ్రాంచ్ ఏర్పాటు

- **నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక.. సేవా కార్యక్రమాల్లో ముందుంటామని గురుస్వాముల ప్రతిజ్ఞ**

**పెద్దపల్లి బ్యూరో, జూలై 07(డీడీ9 వార్త):**

అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ (ఏబీఏపీ) ఆధ్వర్యంలో అన్నపూర్ణ కాలనీలో నూతన బ్రాంచ్ కమిటీని సోమవారం రాత్రి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అయ్యప్ప ధర్మ ప్రచారం, సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు ఏబీఏపీ తెలంగాణ రాష్ట్ర వాలంటీర్ కమాండెంట్ జనగామ తిరుపతి తెలిపారు.
వీరప్పన్ గురుస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జనగామ తిరుపతి, ముందుగా శ్రీ అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి హారతి, తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. అనంతరం స్వాముల శరణుఘోషల మధ్య నూతన కమిటీని ప్రకటించారు.
నూతన కమిటీలో అధ్యక్షుడిగా వేదాంతం శేషుకుమార్ (వీరప్పన్ గురుస్వామి), ఉపాధ్యక్షుడిగా బంధారపు ప్రవీణ్ కుమార్, కార్యదర్శిగా లోతుగెడ్డ వెంకటరావు గురుస్వామి, సంయుక్త కార్యదర్శిగా చేరాల శ్రీనివాస్ (దీక్షిత్ గురుస్వామి), కోశాధికారిగా పూసల శ్రీనివాస్, వాలంటీర్ కెప్టెన్‌గా రామటెంకి వెంకట సంతోష్, సెంట్రల్ ఎలక్టోరల్ సభ్యుడిగా ముక్కెర సంతోష్ కుమార్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా ఎలగందుల నవీన్, నిమ్మల సమ్మయ్య, కమలాపురం నాగరాజు, మొలుగూరి ప్రవీణ్ కుమార్, దేవనూరి రాజ్‌కుమార్, ముస్కుల వెంకన్న, సుబ్రహ్మణ్య రఘుపతి, అనసూయ మాతలను నియమించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వేదాంతం శేషుకుమార్ గురుస్వామి మాట్లాడుతూ.... అన్నపూర్ణ కాలనీతో పాటు పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా అయ్యప్ప ధర్మ ప్రచారం, భజనలు, పడి పూజలు, సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి ఏబీఏపీని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీఏపీ ప్రతినిధులు మారీడు మురళీకృష్ణ గురుస్వామి, బోల్గం రవీందర్ గౌడ్ గురుస్వామి, స్థానిక అయ్యప్ప స్వాములు, కాలనీ పెద్దలు మందల బక్కిరెడ్డి తదితరులు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీ అయ్యప్ప స్వామి సాక్షిగా జనగామ తిరుపతి నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి బాధ్యతలు అప్పగించారు.







# దోమలు బాబోయ్ దోమలు

- మండలంలో దోమల సమస్య తీవ్రం...
- దోమల మందు పిచికారీ చేయాలని గ్రామస్తుల విజ్ఞప్తి..
- బ్లీచింగ్ పౌడర్ వేయడం లేదని గ్రామస్తుల ఆరోపణలు
- వర్షా కాలం ప్రారంభ దశ దోమలతో ప్రజలు ఇబ్బందులు.
- పారిశుద్ధ్యంపై అధికారులు దృష్టి సారించాలని గ్రామస్తుల విజ్ఞప్తి..

**కరకగూడెం, జులై 7 (DD9 వార్త):**

కరకగూడెం మండలంలో దోమల బెడద.. ఫాగింగ్, బ్లీచింగ్ పౌడర్ చల్లాలని గ్రామస్తుల విజ్ఞప్తి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలోని పలు గ్రామ పంచాయతీల్లో దోమల నివారణ చర్యలు సక్రమంగా చేపట్టడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వర్షాకాలం ప్రారంభమైనప్పటి నుంచి గ్రామాల్లో చెత్తాచెదారం పేరుకుపోవడం, మురుగునీరు నిల్వ ఉండడం వల్ల దోమలు విపరీతంగా పెరిగి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గ్రామాల్లో దోమల మందు పిచికారీ (ఫాగింగ్) చేయడం లేదని, బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లడం లేదని స్థానికులు తెలిపారు. దీంతో చిన్నారులు, వృద్ధులు, గర్భిణీలు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అధికారులు తక్షణమే స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రతి గ్రామంలో పారిశుద్ధ్య పనులు వేగవంతం చేయడం, చెత్తను ఎప్పటికప్పుడు తొలగించడం, నిల్వ నీటిని తొలగించడం, కాలువలను



శుభ్రపరచడం, దోమల మందు పిచికారీతో పాటు బ్లీచింగ్ పౌడర్ చల్లే కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహించాలని వారు విజ్ఞప్తి చేశారు. వర్షాకాలంలో ప్రజారోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టి దోమల వ్యాప్తిని అరికట్టాలని సంబంధిత అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బందిని గ్రామస్తులు కోరుతున్నారు....

## ఆశా కార్యకర్తల సమావేశంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్

- తల్లి తరువాత తల్లి లాంటివారు ఆశా కార్యకర్తలు : ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ఎం. మురళీ...

**చర్ల, జూలై 7 (డిడి 9 వార్త )**

చర్ల మండలం కొయ్యూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఆశా కార్యకర్తల సమావేశానికి ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ఎం.మురళీ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఆశా కార్యకర్తల విధులను, వారి సేవల తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలకు పలు కీలక సూచనలు, సలహాలు అందించారు. తల్లి తర్వాత తల్లిగా 'ఆశా' సేవలు సమావేశంలో మురళీ మాట్లాడుతూ సమాజంలో ఆశా కార్యకర్తల పాత్ర ఎంతో విలువైనదని కొనియాడారు. ఆశా కార్యకర్త తల్లి తర్వాత తల్లి లాంటిదని, ముఖ్యంగా మొదటిసారి గర్భం దాల్చి, ప్రసవం అయిన మహిళలకు ఆరోగ్య విషయాలపై కనీస అవగాహన ఉండదు కనుక అలాంటి సమయంలో ఆశా కార్యకర్తలే వారికి ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా వివరిస్తూ, ఒక తల్లిలా దగ్గరుండి చూసుకుంటారని ఆయన ప్రశంసించారు. మదర్ థెరిస్సా స్ఫూర్తితో సేవలు అందించాలని, ఆశా కార్యకర్తలు ధరించే తెల్లని వస్త్రాలు మదర్ థెరిస్సాను గుర్తుచేస్తున్నాయని ఆయన అన్నారు. సేవ చేయడంలో ఎవరిపైనా కోపం ప్రదర్శించకుండా, ఓపికతో ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాలని ఆయన అన్నారు. ఆసుపత్రి పరిసరాలను పరిశీలించిన అనంతరం ఆయన హాస్పిటల్‌లోని ప్రతి గదిని స్వయంగా పరిశీలించారు. వైద్య శాల పరిసరాలను,గదులను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రోగులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని అక్కడి సిబ్బందిని ,అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హారిక మెడికల్ ఆఫీసర్, ఆసుపత్రి సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## పాలంపేట రామప్ప గుడి ఉప ఆలయం శివాలయానికి జాతీయ ప్రాధాన్యత హోదా

**ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతగా పాలాభిషేకం నిర్వహించిన బీజేపీ**

**డీ డీ 9 వార్త, ములుగు :**

ములుగు జిల్లా పాలంపేటలోని చారిత్రాత్మక రామప్ప శివాలయం పరిసర ప్రాంతంలోని శివాలయాన్ని కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాధాన్యత కలిగిన రక్షిత పురావస్తు కట్టడంగా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి బీజేపీ మండల అధ్యక్షులు పైడకుల మల్లేష్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా బీజేపీ ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం మాట్లాడుతూ, దేశ సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వ పరిరక్షణకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. పాలంపేట శివాలయాన్ని జాతీయ ప్రాధాన్యత కలిగిన రక్షిత కట్టడంగా ప్రకటించడం ములుగు జిల్లా ప్రజలందరికీ గర్వకారణమని పేర్కొన్నారు.

యునెస్కో ప్రపంచ వారసత్వ గుర్తింపు పొందిన రామప్ప ఆలయ పరిసర ప్రాంతంలోని ప్రాచీన శివాలయానికి కూడా జాతీయ రక్షణ కల్పించడం వల్ల ఆలయ ప్రాచీన వైభవం శాశ్వతంగా పరిరక్షించబడుతుందని, భవిష్యత్ తరాలకు మన సాంస్కృతిక వారసత్వం సురక్షితంగా అందుతుందని తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయం వల్ల ములుగు జిల్లా పర్యాటక, ఆధ్యాత్మిక రంగాలకు మరింత ప్రోత్సాహం లభించడంతో పాటు దేశ విదేశాల నుంచి మరింత మంది పర్యాటకులు వచ్చే అవకాశం ఉందని అన్నారు. ఇది ములుగు జిల్లా ప్రజల అదృష్టంగా భావిస్తున్నామని, ఈ నిర్ణయానికి కారణమైన ప్రధాని శ్రీ నరేంద్ర మోదీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భూక్యా జవహర్ లాల్ జిల్లా ఉపాధ్యక్షులు జినుకల కృష్ణాకర్ రావు,అల్లె శోభన్,కారు పోతుల యాదగిరి , రెడ్డి శ్రీను, రవి రెడ్డి,గాదం కుమార్ ,శ్రీధర్,పత్తి నాగేశ్వరరావు, గొల్లపల్లి రవి,బంటు మొగిలి,మేరుగు క్రిష్ణ మూర్తి కార్యకర్తలు, ఆలయ భక్తులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రధాని నరేంద్ర మోదీకి జైకారాలు నినదిస్తూ పాలాభిషేకం నిర్వహించారు.



## తెలంగాణ రాజ్యాధికార పార్టీ ములుగు జిల్లా తరపున బుద్దే రాజుకు ఘన నివాళులు

**డీ డీ 9 వార్త, ములుగు :**

తెలంగాణ రాజ్యాధికార పార్టీ ములుగు జిల్లా పరిధిలో ములుగు మండల సోషల్ మీడియా కన్వీనర్‌గా సేవలందించిన శ్రీ బుద్దే రాజు గారి ఆకస్మిక మరణం అత్యంత విషాదకరమైన విషయం. ఆయన మరణ వార్త పార్టీ నాయకులను, కార్యకర్తలను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు తవిటి దిలీప్ కుమార్, జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జ్ దురిశెట్టి విజయ్ కుమార్, మోహన్‌దాస్ , నిహాల్ తదితరులు బుద్దే రాజు గారి నివాసానికి వెళ్లి, ఆయన పార్థివ దేహానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అలాగే అంతిమక్రియల్లో పాల్గొని తమ నివాళులను సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు తవిటి దిలీప్




కుమార్ మాట్లాడుతూ, "బుద్దే రాజు గారు పార్టీ అభివృద్ధికి సోషల్ మీడియా విభాగంలో ఎంతో నిబద్ధతతో పనిచేశారు. ఆయన సేవలను పార్టీ ఎల్లప్పుడూ స్మరించుకుంటుంది. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ఈ తీవ్ర విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నాము" అని తెలిపారు.

## వెంకటాపూర్ మండల అధ్యక్షులుబండి.శ్రీనివాస్ గారిని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు/బొచ్చు.సుజాతసమ్మయ్య

- శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేసిన వైనం

**డీ డీ 9 వార్త, ములుగు :**

ములుగు జిల్లా కేంద్రంలో నూతనంగా ఎన్నికైన వెంకటాపూర్ మండల అధ్యక్షులుబండి. శ్రీనివాస్ గారిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసి, అనంతరం ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులుమట్టేవాడ.తిరుపతి పుట్టినరోజు సందర్భంగా శాలువాతో సన్మానించి,కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులుబొచ్చు.సుజాత సమ్మయ్య ఈ కార్యక్రమంలో భాగంగా బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుదొంతరబోయిన.కుమార్,మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శివేముల.చంద్రకార్ రెడ్డి,సర్పంచ్‌తోట.భద్రయ్య,మాజీ పిఏసిఎస్



చైర్మన్‌మాడుగుల.రమేష్,నాయకులుఓరుగంటి.అనిల్,చిలువేరు.రాజేందర్,రాజు మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ములుగులో పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కమిషనర్

**డీ డీ 9 వార్త, ములుగు. :**

ములుగు మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో కమిషనర్ జె సంపత్ వార్డు కౌన్సిలర్ సమక్షంలో పర్యటించి పట్టణ ప్రణాళిక (టౌన్ ప్లానింగ్) మరియు పారిశుద్ధ్య అంశాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా వార్డులో జరుగుతున్న నిర్మాణ పనులు, భవన అనుమతులు, రహదారుల పరిస్థితి, డ్రైనేజీ వ్యవస్థ, చెత్త సేకరణ, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టే వారిపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరచాలని, చెత్తను ప్రతిరోజూ సకాలంలో సేకరించి వార్డును పరిశుభ్రంగా ఉంచాలని పారిశుద్ధ్య సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రపరిచి వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులను కమిషనర్ ఆదేశించారు. ప్రజలు కూడా మున్సిపాలిటీకి సహకరించి పరిశుభ్రమైన ములుగు పట్టణ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు.





## ఆర్జీ-3 ఏరియాలోని అన్ని గనుల్లో ఏఐటియుసి మెమోరాండం

- సింగరేణికి రావాల్సిన రూ.52 వేల కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలి
- రక్షణ పరికరాలు, స్పేర్ పార్ట్స్ కొరతతో ఉత్పత్తి దెబ్బతింటోంది
- సేఫ్టీ కమిటీ నిర్ణయాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్
- కార్మికులకు కనీస వసతులు కల్పించాలని యాజమాన్యానికి వినతి

**పెద్దపల్లి బ్యూరో, జూలై 07(డీడీ9 వార్త):**

సింగరేణి ఆర్జీ3 ఏరియాలోని ఓసిపి1, ఓసిపి2, ఏ ఎల్ పి, సి హెచ్ పి గనుల్లో మంగళవారం ఏఐటియుసి ఆధ్వర్యంలో గేటు మీటింగ్‌లు నిర్వహించి, అనంతరం ఆయా గనుల అధికారులకు మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమానికి ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి. రావు, సెంట్రల్ సెక్రటరీ జూపాక రామచందర్, వైస్ ప్రెసిడెంట్ బండారి క్రాంతి, బ్రాంచ్ సెక్రటరీ ఎం.ఆర్.సి. రెడ్డి, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ డి.టి. రావు హాజరై కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు.

నాయకులు మాట్లాడుతూ..., రాష్ట్ర ప్రభుత్వం నుంచి సింగరేణికి రావాల్సిన రూ.52 వేల కోట్ల బకాయిలు చెల్లించకపోవడంతో సంస్థ ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని అన్నారు. దీనివల్ల కార్మికులకు అవసరమైన పనిముట్లు, స్పేర్ పార్ట్స్, రక్షణ పరికరాల కొనుగోలు నిలిచిపోయి, ఉత్పత్తి మరియు భద్రత రెండూ దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

గనుల్లో కనీస సౌకర్యాలు కూడా కల్పించలేని పరిస్థితి నెలకొందని, సేఫ్టీ కమిటీ, మైన్స్ కమిటీ, జీఎం కమిటీల్లో ఆమోదించిన నిర్ణయాలను వెంటనే అమలు చేయాలని యాజమాన్యాన్ని కోరారు.

**ఏఐటియుసి ప్రధాన డిమాండ్లు**

టెక్నీషియన్లకు అవసరమైన పనిముట్లను వెంటనే అందుబాటులోకి తేవాలి. షావెల్స్, డోజర్లు, గ్రేడర్లు, డంపర్లకు అవసరమైన స్పేర్ పార్ట్స్ వెంటనే కొనుగోలు చేయాలి. కార్మికుల భద్రత కోసం వ్యక్తిగత రక్షణ పరికరాలు తక్షణమే సరఫరా చేయాలి. గనుల్లో కార్మికులకు కనీస వసతులు కల్పించాలి. సేఫ్టీ, మైన్స్, జీఎం కమిటీల్లో తీసుకున్న నిర్ణయాలను తక్షణమే అమలు చేయాలి.

ఈ కార్యక్రమంలో ఆర్జీ3 ఏరియా ఆఫీస్ బేరర్స్, ఓసిపి1, ఓసిపి2, ఏ ఎల్ పి, సి హెచ్ పి గనుల పిట్ కార్యదర్శులు, జీఎం కమిటీ సభ్యులు, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్లు, సేఫ్టీ కమిటీ, వర్క్స్ కమిటీ సభ్యులు, క్యాంటీన్, టెంపుల్ కమిటీ ప్రతినిధులు, కార్యకర్తలు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నాయకులు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి కార్మికుడికి కృతజ్ఞతలు తెలిపారు.

## ముఖ్యమంత్రి రాకపై,, ప్రత్యేక దృష్టి,,,!!

- అన్నిశాఖల అధికారులను అప్రమత్తంచేసిన సీతక్క
- మేడారం రానున్నందున పనులన్ని పూర్తిచేయండి
- ఏ లోటుపాటు వచ్చినా మీదెబాధ్యతని హెచ్చరిక
- ములుగు జిల్లాలో మూడు ఏరియల్లో సిఎం పర్యటన
- పర్యాటకుల పనులు,జాతర పనులు జిల్లా కేంద్రంపనులు
- రాష్ట పంచాయితీరాజ్ శిశు,శాఖల మంత్రి సీతక్క

**ములుగు జిల్లా క్రైం, డి డి 9 వార్త (జూలై 07 )**

ములుగు జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను పరశీలించెందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వారంలో మేడారం రానున్నారు.స్వయాన మంత్రి సీతక్క మీటింగ్ ఏర్పాటుచేసి అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేశారు.మొదటగా మేడారం పనులపై ప్రత్యేకదృష్టిని పెట్టారు శాశ్వతంగ పనులకు రూ250 కోట్లను మంజుచేశారు ఈపనుల్లో గద్దెలపనులు ఇంకాపూర్తుకాకుండా పొవడంపై అంతా అసంతృప్తిలోనె ఉన్నారు ఇంకాపనులు చేస్తు ఉన్నారు అంతెకాకుండా జిల్లాలో పలు అభివద్ధిపనులకు కోట్లు ఇచ్చినందున అవి ఏ తరహాలో ఏమేరకు చేశారనెది పరశీలించనున్నారు అన్ని శాఖల అధికారులను సమావేశపరచి ఏపనులె ఏమేరకు పూర్తుచేశారొ చూస్తారని సీతక్క తెలియజేస్తూ అధికారులను సిద్దంచేశారు.

**ములుగు,మేడారం రానున్న సి ఎం...**

ఈ వారంలోగ సిఎం రేవంత్ రెడ్డి ములుగు,మేడారం రానున్నట్లు అధికారులు అప్రమత్తం అయ్యారు. జిల్లాకేంద్రం,మేడారం సందర్శించి పరశీలించనున్నందున రెండురోజులుగ అదికారులు మేడారంలో పర్యటించి పరశీలిస్తున్నారు మంత్రి సీతక్క కూడ ప్రత్యేక దృష్టి పెట్టిననట్లు తెలుస్తుంది. జిల్లాకేంద్రంలొ అయశాఖల అధికారులు కలెక్టర్ బోర్ఖడె,ఎస్పి అద్వర్యంలొ సమీక్షను నిర్వహించారు.ముఖ్యంగ మేడారం పనులపైనె శ్రద్ద పెట్టినట్లు సిద్దం చేయాలనే ఆలోచనతొ పూర్తికాని పనులను పూర్తిచేయాలని అందరిని హెచ్చరించారు.

**జిల్లాలొ ఇందిరమ్మ ఇండ్లు ఎందుకు వెనెకబడ్డాయి....**

జిల్లావ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్లు ఎందుకు వెనుకబడ్డా యె ? అనెది ప్రశ్నార్థకంగా మారింది ఏ ఊరులొ పూర్తికాలేదు ఎందుకు లేటు అవుతుందనే కారణంపై అధికారులతొ సమీక్షించనున్నట్లు అధికారుల ద్వార తెల్సింది.విశ్వాసనీయ వర్గాల సమాచారం మేరకు అధికారులు ఫైల్లను,ఇండ్లను సిద్దంచేస్తున్నారు జిల్లాకలెక్టర్,ఎస్పి, ఇతరశాఖల అధికారులు సిద్దంచేయడంలొ నిమగ్నమైనారు. జిల్లాలోని అన్నిమండలాలు కూడ అధెవిధంగా ఉన్నాయి.ఈ కార్యక్రమంలొ పి ఆర్,ఆర్ అండ్ బి అధికారులు,Cbse డబ్ల్యు ఎస్,భగీరథ,,ఎల్క్ సిటీ,ఐటిడిఏ మైనింగు,ఎన్,హెచ్,ఆటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.




This newspaper/periodical is published by BATHULA KUMAR RAJA from PLOT 620, ROAD NO. 34, SURVEY OF INDIA AYYAPPA SOCIETY, CHANDA NAIK NAGAR, MADHAPUR, RANGAREDDY, TELANGANA - 500201. on behalf of BATHULA KUMAR RAJA, edited by BATHULA KUMAR RAJA and printed by NAGAVARAM SREENIVAS RAO at GARUDA PRINTERS, at H.NO.2-86/1, PLOT NO 26-SP, SY NO 420, SAGAR HIGH WAY, RAGANNAGUDA VILLEGE, ABDULLAPUR MANDAL, RANGAREDDY, TELANGANA - 502510.